


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 3 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 09 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥


VOLUME :11 ISSUE : 3 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED FROM : ONGOLE MON 09 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ప్యాలస్‌లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?

- మంత్రి లోకేశ్

- బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఫైర్
- సొంత డబ్బుతో మీరు కనీసం పులిహోర ప్యాకెట్ అందించారా?
- 74 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు సాయం చేస్తున్నారని వెల్లడి
- అలాంటి నాయకుడిపై విమర్శలు ఎలా చేస్తున్నారని నిలదీత




**పెన్ పవర్, విజయవాడ:** వరదల్లో చిక్కుకున్న ఆంధ్రులను ఆదుకోవడానికి ఓవైపు 74 ఏళ్ల వయసులోనూ సీఎం చంద్రబాబు కష్టపడుతుండగా.. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి మాత్రం తన ప్యాలస్ లో సేదతీరుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. సహాయక కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న నాయకుడిపై విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని నిలదీశారు. బురద రాజకీయానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని లోకేశ్ విమర్శించారు. ఇలాంటి రాజకీయాలు చేస్తూ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష హోదా అందుకునే హుందాతనం మీకుందా జగన్ అని సూటిగా ప్రశ్నించారు. పాస్ పోర్ట్ సమస్య లేకుంటే జగన్ ఎప్పుడో లండన్ ఎగిరిపోయే వారని అన్నారు. విపత్తులతో ఇబ్బందిపడుతున్న జనాలకు ఏనాడైనా సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ పంచిన చరిత్ర ఉందా అని జగన్ ను లోకేశ్ నిలదీశారు. జగన్ సెల్ఫ్ చెక్స్

మిగతా 2లో

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- ఏపీలో భారీ వర్షాలు.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు..
- చంద్రబాబు కలెక్టర్లకు దిశానిర్దేశం
- ప్రకాశం బ్యారేజి వద్ద మరమ్మతు పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు
- బోట్లు ఢీకొనడంతో దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజ్ గేట్లు
- కౌంటర్ వెయిట్లు అమర్చిన నిపుణులు
- కొనసాగుతున్న మిగిలిన మరమ్మతు పనులు
- నిపుణుడు కన్నయ్యనాయుడుతో మాట్లాడిన సీఎం చంద్రబాబు



**పెన్ పవర్,విజయవాడ:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మరోసారి వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సైతం హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఆయా జిల్లాల్లో పరిస్థితులపై జిల్లా కలెక్టర్లను, అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. జిల్లాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలను టెలీకాన్ఫరెన్స్‌లో సీఎంకు వివరించారు కలెక్టర్లు. తమ తమ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను సీఎంకు వివరించారు కలెక్టర్లు. ఈ సందర్భంగా సీఎం సైతం కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.జిల్లాల్లో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆదివారం, సోమవారం కూడా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపిస్తోందని.. ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రాజెక్టుల్లోకి వచ్చే ఇన్ ఫ్లో.. ఔట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకుని సమర్థవంతంగా ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టాలన్నారు. కాలువలు, చెరువులు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా చూసుకోవాలన్నారు. భారీ, అతిభారీ వర్షాలు ఉండే ప్రాంతంలో తాగునీరు, ఆహారం, మెడికల్ క్యాంప్‌లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణనష్టం లేకుండా చూసుకోవాలన్నారు. ముందస్తు చర్యలతో ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చునని చెప్పారు. పంట నష్టం అంచనా, బాధితులకు ఆహారం సరఫరా, వరద పరిస్థితులను గమనించేందుకు డ్రోన్లు వినియోగించవచ్చునని కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు నచ్చజెప్పి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పరిస్థితి తీవ్రతను బట్టి సహాయం కోసం సెంట్రల్ కంట్రోల్ టీమ్‌ను సంప్రదించాలన్నారు. ఏజెన్సీలో భారీ వర్షాలు, వాగులు వంకల పరిస్థితిపై అధికారులు నిరంతరం సమాచారం తెప్పించుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. ఎగువ ప్రాంతాల నుండి వరద వస్తే ఒక జిల్లా నుండి మరో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. వరద, భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్‌లు పంపించాలన్నారు. వాగులు, వంకలు దాటే సమయంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఆంక్షలు విధించాలని సూచించారు. వినాయకుని నిమజ్జనానికి కూడా వెళ్లి ప్రమాదం బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 2 వేల మందికి పైగా ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించి, ఆహారం అందిస్తున్నామని ఏలూరు జిల్లా కలెక్టర్ తెలిపారు. విజయనగరం జిల్లాలో నిన్న, నేడు భారీ వర్షాలున్నాయని, దానికి అనుగుణంగా రాకపోకలను బ్రిడ్జిలపై నియంత్రిస్తున్నామని, ప్రజలకు అవసరమైన సమాచారం ఇస్తున్నామన్న ఆ జిల్లా కలెక్టర్ చెప్పారు. నాగావళి, వంశధార నదులకు వరద పెరిగే అవకాశం ఉందన్న అంచనాలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని.. సీఎం సూచించారు. ఇక బాపట్ల జిల్లాలో పునరావాస కేంద్రాల్లో పెరుగుతున్న బాధితుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. '8 రోజులుగా విజయవాడలో వరద పరిస్థితులు, ప్రజల కష్టాలను, సహాయ చర్యలను మీరు చూస్తున్నారు.. దానికి తగ్గట్లుగా

మిగతా 2లో

## ఒక్క పులిహోరా ప్యాకెట్ అయినా పంచారా

- జగన్‌ను దులిపేసిన హోం మంత్రి అనిత
- పేటీఎం బ్యాచ్‌తో విష ప్రచారం
- మాజీ సీఎం జగన్ తీరు బాలేదు
- వరద బాధితులకు సాయం చేస్తున్నాం
- అనుక్షణం అప్రమత్తంగా ఉన్న సీఎం చంద్రబాబు
- బెంగళూరులో కూర్చొని విమర్శలు చేయొద్దు
- జగన్‌పై ఏపీ హోం మంత్రి అనిత ఆగ్రహం




**పెన్ పవర్, విజయవాడ:** ఏపీలో భారీవర్షాలు, వరదలతో నష్టంపై మాజీ సీఎం జగన్ తన పేటీఎం బ్యాచ్‌తో విష ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఆదివారం విజయవాడలో మీడియా మాట్లాడుతూ.. తొమ్మిది రోజులుగా విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు జగదిగ్బంధంలో చిక్కుకోగా ప్రభుత్వం, మంత్రులు నిద్రాహారాలు మాని ప్రజలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అనుక్షణం విపత్తుపై అప్రమత్తం చేస్తూ కాలనీల్లో పర్యటిస్తూ బాధితులను పరామర్శించారని గుర్తు చేశారు. బాధితులకు ఆహారం, నీరు, పాలు అందించామని వివరించారు. అయితే వైసీపీ అధినేత జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ కూడా ఇవ్వలేదని, బెంగళూరులో కూర్చుని పులిహోర కబుర్లు మాత్రం చెబుతున్నారని ఆరోపించారు. పట్టుమని 20 నిమిషాలకు కూడా బాధితుల వద్ద గడపలేదని విమర్శించారు. గణేష్ మండపాలకు సంబంధించి ఎలాంటి డబ్బులు ప్రభుత్వం వసూలు చేయడం లేదు. మైక్ పర్మిషన్‌కు కూడా డబ్బులు తీసుకోవడం లేదు. మండపాలకు సంబంధించి సీఎం ఆదేశాలను మేము 10 రోజుల క్రితమే

వివరాలు 2లో..

## ఎపికి పొంచి ఉన్న వాయుగుండం

- నేడు ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వానలు
- రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం
- గత రాత్రి నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం
- ఇవాళ భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ



**పెన్ పవర్,విశాఖ:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ ఒడిశా, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల్లో సోమవారం నాటికి వాయుగుండంగా మారనున్నట్లు అధికారులు తెలిపారు.ఆ తర్వాత మూడు రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్, ఉత్తర ఛత్తీస్ గఢ్ మీదుగా ప్రయాణించే అవకాశాలున్నట్లు

వివరాలు 2లో..

## వరదలలో 45 మంది మృతి

- ఏపీలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు, వరదలు
- 45 మంది చనిపోయారని వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం
- అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 35 మంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడి
- మొత్తం 6.44 లక్షల మందిపై వరద ప్రభావం పడినట్టు వివరణ




**పెన్ పవర్, అమరావతి :** ఏపీ ప్రభుత్వం వరద నష్టంపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఏపీలో వరదల కారణంగా 45 మంది మృతి చెందినట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 35 మంది మృతి చెందగా.. గుంటూరు జిల్లాలో 7 మంది, పల్నాడు జిల్లాలో ఒకరు, ఏలూరు జిల్లాలో ఒకరు మృతి చెందారు.భారీగా పంటల నష్టం వాటిల్లిందని ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 1,81,53,870 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 19,686 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం ఏర్పడింది. 3,913 కి.మీ మేర ఆర్అండ్‌బీ రహదారులు

మిగతా 2లో

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో చంద్రబాబు భేటీ !

- వరద పరిస్థితులు, సహాయక చర్యలపై వివరణ
- స్వయంగా పర్యవేక్షించడం పట్ల చంద్రబాబును అభినందించిన గవర్నర్



**పెన్ పవర్,విజయవాడ:** ఏపీ సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఈ మర్యాదపూర్వక భేటీలో... సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని వరద పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను గవర్నర్ కు వివరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగా శ్రమించిందని, రాత్రింబవళ్లు నిరంతరం పనిచేసి భారీ స్థాయిలో సహాయ, పునరావాస చర్యలు చేపట్టినట్టు గవర్నర్ కు తెలియజేశారు. దీనిపై గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పందిస్తూ... వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను స్వయంగా సీఎం చంద్రబాబు పర్యవేక్షించడాన్ని అభినందించారు.ఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో వరదల పరిస్థితి, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను సీఎం చంద్రబాబు గవర్నర్‌కు వివరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఎంతో కృషి చేసిందని, అహోరాత్రులు నిరంతరం శ్రమించి సహాయ, పునరావాస చర్యలను పెద్దఎత్తున చేపట్టిందని తెలిపారు.దీనిపై గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పందిస్తూ.. సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తూ చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలను అబ్దుల్ నజీర్ అభినందించారు. అతి త్వరలో రాష్ట్రం, విజయవాడ పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వరద బాధితుల వైద్య సేవలపై మంత్రి సత్యకుమార్ ఆరా



**పెన్ పవర్,విజయవాడ:** వరద బాధితులకు అందుతున్న వైద్య సేవలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరా తీశారు. వరద ముంపు ప్రాంతాలైన ప్రజాశక్తి నగర్ , ఎన్ఎస్సీ బోస్ రోడ్డులోని ఉచిత వైద్య శిబిరాలు, 104 సంచార వాహనాలను మంత్రి సత్యకుమార్ సందర్శించారు.అమరావతి: వరద బాధితులకు అందుతున్న వైద్య సేవలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరా తీశారు. వరద ముంపు ప్రాంతాలైన ప్రజాశక్తి నగర్ , ఎన్ఎస్సీ బోస్ రోడ్డులోని ఉచిత వైద్య శిబిరాలు, 104 సంచార వాహనాలను మంత్రి సత్యకుమార్ ఈరోజు(ఆదివారం) సందర్శించారు. క్యాంపుల్లోని వైద్యులకు మంత్రి సత్యకుమార్ కీలక సూచనలు చేశారు. స్థానికంగా ప్రజలను

వివరాలు 2లో..

## వరద బాధితులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోటీ విరాళం





**పెన్‌పవర్,విజయవాడ:** ఆంధ్ర క్రికెట్ అసోసి యేషన్ నూతన అధ్యక్షుడిగా విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాద్ ఎన్నికయ్యారు. గత కార్యవర్గం మూకమ్మడిగా రాజీనామాలు చేసిన నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ఏసిఏ నూతన కమిటీ ఎన్నికకు సంబంధించి రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ వ్యవహరించారు. ఏ సి ఏ నూతన పాలకవర్గానికి ఎంపీ కేసినేని చిన్ని

మిగతా 2లో

## మరో ప్రాణాంతక వైరస్..


- కరోనా మహమ్మారికి పుట్టినిల్లుగా చైనాకు అపఖ్యాతి
- ఐదేళ్ల కిందటే మరో వైరస్‌ను కూడా గుర్తించిన పరిశోధకులు
- దీనిపేరు వెట్ ల్యాండ్ వైరస్



**పెన్ పవర్,చైనా :** యావత్ ప్రపంచాన్ని హడలెత్తించిన కరోనా మహమ్మారికి పుట్టినిల్లుగా చైనాఎంతటి అపఖ్యాతినిమూటగట్టుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాదాపు 70 లక్షల మందికి పైగా ఈ మహమ్మారి బారినపడి ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ కరోనా కేసులు నమోదవుతున్నప్పటికీ ఆ వైరస్ ఏమంత ప్రభావం చూపడంలేదు. అయితే, చైనాలో

మిగతా 2లో

## నిందితుడితో ఆర్‌జీ కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్‌కు నేరపూరిత సంబంధాలు




- ఆసుపత్రి ప్రిన్సిపాల్, ఇద్దరు వ్యాపారులు, ఆయన సెక్యూరిటీ గార్డును ఇప్పటికే అరెస్ట్ చేసిన సీబీఐ
- వారితో ఘోష్‌కు నేరపూరిత సంబంధాలున్నాయన్న అధికారులు
- వ్యాపారులు, సెక్యూరిటీ గార్డు భార్యకు లబ్ధి చేకూర్చేలా కాంట్రాక్టులు ఇచ్చినట్టు సీబీఐ ఆరోపణ

**పెన్ పవర్,కోల్‌కతా :** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన లైంగికదాడి, హత్య కేసులో రోజుకో విషయం బయటకొస్తూ సంచలనమవుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనుమానితుడిగా ఉన్నఆర్‌జీ కర్ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్.. సహ నిందితులతో నేరపూరిత సంబంధం నెరిపినట్టు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ తెలిపింది. కాలేజీలో జరిగిన ఆర్థిక అవకతవకలపై దర్యాప్తు చేస్తుండగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తులో భాగంగా ఇందుకు సంబంధించిన సాక్ష్యాలు సంపాదించినట్టు సీబీఐ తెలిపింది. సహ నిందితులతో డాక్టర్ సందీప్ ఘోష్‌కు ఉన్న నేరపూరిత సంబంధం

మిగతా 2లో

## గుడ్ జాబ్ అంటూ మంత్రి నిమ్మలను ప్రశంసించిన సీఎం చంద్రబాబు



- యుద్ధ ప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చివేత
- గండ్ల పూడ్చివేత వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించిన మంత్రి నిమ్మల రామానాయుడు
- మంత్రి రామానాయుడు ప్రత్యేక చొరవను అభినందించిన చంద్రబాబు

**పెన్ పవర్,విజయవాడ:** బుడమేరుకు పడిన మూడు గండ్లు ఎంతటి ఉపద్రవాన్ని తెచ్చిందో అందరికీ తెలిసిందే. విజయవాడ నగర చరిత్రలోనే కనీవినీ ఎరుగని స్థాయిలో వరద పంజా విసిరింది. బుడమేరుకు పడిన గండ్లు పూడ్చితేనే విజయవాడకు వరద తగ్గుతుందని ప్రభుత్వం భావించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు గండ్లు పూడ్చివేత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టగా, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా అక్కడే ఉండి పనులు పర్యవేక్షించారు. ఈ విషయంలో మంత్రి నిమ్మల చూపించిన ప్రత్యేక చొరవ అందరినీ ఆకట్టుకుంది. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో..

## అమెరికాలో రాహుల్‌గాంధీకి ఆత్మీయ స్వాగతం

- మూడు రోజుల పర్యటన కోసం అమెరికా చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత
- డలాస్‌లో ప్రవాస భారతీయులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యుల ఘన స్వాగతం
- రేపు, ఎల్లుండి వాషింగ్టన్ డీసీలో రాహుల్ పర్యటన



2లో

## ఎడిటర్ వ్యూ

# మోడీపై అగ్రరాజ్యం ఒత్తిళ్ళు

అర్ధాంతరంగా ప్రధాని నరేంద్ర మోడీ జరిపిన యుద్ధం పీడిత ఉక్రెయిన్ పర్యటనను 'చరిత్రాత్మకం'గా ప్రచారం చేసుకుంటున్నా దౌత్యపరంగా నిర్దిష్టమైన వ్యూహం లోపిస్తున్నట్లు కనిపిస్తోంది. ఉక్రెయిన్ పర్యటన పూర్తి కాగానే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫోన్ చేసి ఆయనను ప్రశంసించడం, అమెరికా మీడియా పొగడ్తలతో నింపేయడం గమనిస్తే అమెరికా వత్తిడుల కారణంగానే ఆయన ఈ పర్యటన జరిపారని అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతున్నది. అంతకు ముందు జులైలో జరిపిన రష్యా పర్యటన పట్ల అమెరికా తన ఆగ్రహాన్ని బహిరంగంగానే వ్యక్తం చేసింది. వాషింగ్టన్‌లో నాటో 75వ వార్షికోత్సవ సదస్సు జరుగుతున్న సమయంలో ఆయన పుతిన్‌తో విందారగించడాన్ని సహింపలేకపోయింది.

పొరుగు దేశాలలో జరుగుతున్న రాజకీయ మార్పులలో అమెరికా ప్రత్యక్ష ప్రమేయం స్పష్టంగా కనిపిస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కాగానే ఇమ్రాన్ ఖాన్ రష్యా పర్యటన జరపడాన్ని అమెరికా సహించలేకపోయింది. ఆ తర్వాత ఆయన అధికారం కోల్పోవడమే కాకుండా జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. బంగ్లాదేశ్‌లో సైతం అమెరికా కన్నెర్ర చేయడంతోనే షేక్ హసీనా దేశం వదిలిపోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలతో అమెరికాతో ఘర్షణకు భారత్ సిద్ధంగా లేదు. 1971 యుద్ధానికి ముందు వైట్ హౌస్‌కు వెళ్లి, కొన్ని వేలాది కి.మీ దూరం నుండి వర్ధమాన దేశాలపై పెత్తనం చేయాలి అనుకొంటే సాగదని నేరుగా అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌ను హెచ్చరించివచ్చిన ఇందిరా గాంధీ వంటి బలమైన రాజకీయ నాయకత్వం నేడు దేశం లో లేదు. అందుకనే మోడీ రష్యా పర్యటన తర్వాత రెండు రోజులకే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్‌ను కలుసుకున్నారు.వ్యూహాత్మక కలయికకు ఇండియా తీవ్రంగానే కట్టుబడి వుంటుందని చెప్పడం, టోక్యోలో జరగబోయే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరవుతుందని హామీ ఇచ్చారు. టోక్యోలో అమెరికా విదేశాంగ కార్యదర్శిని మన విదేశాంగ మంత్రి జైశంకర్ కలిసి అమెరికాను బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ సమావేశాల తర్వాతనే మోడీ ఉక్రెయిన్ పర్యటన తెరపైకి వచ్చింది. పైగా గుజరాత్ ముఖ్యమంత్రిగా పదేళ్ళపాటు అమెరికా, ఐరోపా దేశాలలో ప్రవేశించకుండా 'నిషేధం' ఎదుర్కొన్న నరేంద్ర మోడీని 'కౌగలింతలు', 'గ్రూప్ ఫోటోలు', 'ప్రవాస భారతీయులతో సంబరాలు' వరకు మాత్రమే ఈ దేశాలు పరిమితం చేస్తున్న వాస్తవాన్ని గ్రహించలేకపోతున్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి సొంతంగా మెజారిటీ సాధింపలేకపోవడంతో ప్రజాకర్షణ కోల్పోయిన నేతగా మిగిలిన మోడీ రష్యా అందించే అత్యున్నత పౌరపురస్కారం అందుకోవడం ద్వారా అంతర్జాతీయ నేతగా మరోసారి ప్రజల దృష్టి ఆకర్షించడం కోసం జులైలో హడావుడిగా రష్యా పర్యటన జరిపారు.

అయితే ఆ సమయమే అమెరికాకు ఆగ్రహం కలిగించింది. ఒక వంక అమెరికా ఆగ్రహాన్ని తట్టుకోలేరు, మరోవంక రష్యాతో వ్యూహాత్మక బాంధవ్యాన్ని వదులుకోలేరు. ఇటువంటి ఇరకాట పరిస్థితిలో ప్రేరేపిత దేశాల మధ్య 'శాంతిదూత'గా పర్యటనకు వెళ్లారని ప్రచారం జరగడం గమనార్హం. మోడీ ఉక్రెయిన్‌లో అడుగు పెట్టిన్నప్పుడే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికాలో అడుగుపెట్టారు. నాలుగు రోజుల ఈ పర్యటనలో భద్రతా సరఫరాల ఒప్పందం (ఎస్ఒఎస్ఎ)తో పాటు అమెరికా కీలక కమాండ్ కేంద్రాలలో భారతీయ సైనికాధికారులను నియమించడం పైనా అవగాహనపై సంతకాలు చేశారు.భారత్ పొందుతున్న ఆయుధాలలో అత్యధికంగా రష్యా నుండే వస్తున్నాయి. అయితే ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి రెండున్నరేళ్లుగా రష్యా నుండి ఆయుధాల సరఫరా మందగించింది. మరోవంక, పాశ్చాత్య దేశాల ఆర్థిక ఆంక్షలు అకారణంగా చైనాపై రష్యా ఎక్కువగా ఆధారపడాల్సి వస్తున్నది. భారత్ చైనాల సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తల కారణంగా భారత్‌కు అత్యాధునిక ఆయుధాలను సరఫరా చేయనీయకుండా చైనా వత్తిడి తెస్తున్నది. మరోవంక, ప్రధాని మోడీ ఉక్రెయిన్ పర్యటన జరిపిన సమయం సైతం అంత సానుకూలమైనది కాదు. కుర్స్క్ ప్రాంతంలో రష్యాలోకి ఉక్రెయిన్ సేనలు చొరబాటు జరపడం ద్వారా ఊహించని షాక్ ఇచ్చాయి.

ఆ విధంగా తమ భూభాగాలను ఖాళీ చేయమని రష్యాపై వత్తిడి తెచ్చేందుకు ఎత్తుగడ వేశారు. అయితే రష్యా మరింత పట్టుదలతో ఉధృతంగా ఉక్రెయిన్‌పై దాడులు ప్రారంభించింది. ఉక్రేనియన్ బలగాలను తిప్పికొట్టడానికి అణ్వాయుధాలను మినహాయించి తన వద్ద ఉన్న ప్రతిదాన్ని ఉపయోగించేందుకు సిద్ధమవుతున్నది. ఇటువంటి సమయంలో ఉక్రెయిన్ వెళ్లి ప్రధాని మోడీ పలికే శాంతి, సయోధ్య సూచనలకు ఏమాత్రం విలువ ఉంటుందనేదిది ప్రశ్నార్థకమే. ఇటువంటి సమయంలో కైవ్‌లో 'ఈ సంక్షోభం నుండి బయటపడటానికి మార్గాలను వెతకడానికి ఇరుపక్షాలు కలిసి కూర్చోవాలి' అంటూ చేసిన ప్రకటనను ఎవ్వరూ సీరియస్‌గా తీసుకొనే అవకాశం లేదు.

పైగా, తన ఉక్రెయిన్ పర్యటన అనంతరం బైడెన్ ఫోన్ చేసి ప్రశంసించగానే, మోడీ నేరుగా పుతిన్‌కు ఫోన్ చేసి తన పర్యటన గురించి వివరించాల్సి రావడం గమనార్హం. పైగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రధాని మోడీ ఇంకా తమ దేశంలో ఉండగానే జరిపిన మీడియా గోష్టిలో కొన్ని కటువైన వ్యాఖ్యలు చేశారు. రష్యా దగ్గర ఇండియా చమురు కొనడం ద్వారా దాని ఆయుధ పరిశ్రమకు నిధులు సమకూర్చడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత్ శాంతి ప్రవచనాల పట్ల అసమ్మతి వ్యక్తం చేస్తూ శిఖరాగ్ర శాంతి సమావేశం జరపడంలో ఇండియాకు ఎలాంటి పాత్ర కల్పించడానికి జెలెన్ స్కీ నిరాకరించారు.శాంతి సదస్సు ప్రకటనలో పాలుపంచుకోని ఒక దేశంలో తాను ఒక శిఖరాగ్ర శాంతి సదస్సు జరపలేనని స్పష్టం చేశారు. స్విట్జర్లాండ్‌లో జరిగిన శాంతి సదస్సు సంయుక్త ప్రకటనలో భారత దేశం పాలు పంచుకోకపోవడాన్ని ఆయన ఆ విధంగా ప్రస్తావించారు.పైగా, భారత్ సందర్శించమని మోడీ అందజేసిన ఆహ్వానం పట్ల కూడా సానుకూలంగా స్పందించలేదు. ఇండియా సందర్శించే సమయానికి అది తనవైపున వుండాలి గానీ అమెరికా, రష్యాల మధ్య సమతూక స్థితిలో వుండకూడదని జెలెన్ స్కీ పేర్కొనడం గమనార్హం. మొదటిసారి ప్రధాని పదవి చేపట్టే సమయంలో సార్క్ అధినేతలను ఆహ్వానించడం ద్వారా పొరుగు దేశాలతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవడం తన మొదటి ప్రాధాన్యతగా ప్రధాని మోడీ తెలియజెప్పారు. అయితే ఇప్పుడు దాదాపు అన్ని దేశాలలో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయి. ఒక విధంగా భారత్ వ్యతిరేక శక్తులకు కేంద్రాలుగా ఆయా దేశాలు ఉన్నాయి.విశ్వసనీయమైన మిత్రురాలిగా ఉన్న షేక్ హసీనా మన దేశంలోనే ఆశ్రయం పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తలకు ఇప్పట్లో పరిష్కారం కనిపించడం లేదు. ఆ రెండు దేశాలతో మన సంబంధాలు ఒక విధంగా ప్రతిష్టంభనలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా అమెరికా కారణంగానే చైనాతో సరిహద్దు అంశంలో రాజకీయ పరిష్కారం కనిపించడం లేదు. రాజీవ్ గాంధీ సరిహద్దు సమస్యలపై చైనాతో ఒప్పందం చేసుకున్న తర్వాత నాలుగేళ్ల వరకు రెండు దేశాల మధ్య సరిహద్దుల్లో కాల్పుల ప్రసక్తి లేదు.కానీ భారత్ చైనా వ్యతిరేక సైనిక కూటమిగా భావించే క్యాడ్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలిసి చేరడంతోనే సరిహద్దుల్లో ఉద్రిక్తలకు బీజం పడిందని భావించాలి. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా క్వాడ్‌లో చేరడం ఓ విధంగా ప్రతిబంధకంగా మారుతున్నది. మనం క్వాడ్‌లో చేరిన కెనడా ప్రధాని బహిరంగంగా ఖలిస్థాన్ ఉగ్రవాదులపై దాడుల విషయంలో భారత్‌పై ఆరోపణలు చేస్తున్నా అమెరికా, ఆస్ట్రేలియా భారత్‌కు బాసటగా నిలబడటం లేదు. ఓ విధంగా కెనడాకు మద్దతు ఇస్తున్నాయి. ఆయుధ రంగంలో రష్యాతో వున్న దీర్ఘకాలిక అవగాహనను, మరీ ముఖ్యంగా స్వల్ప కాలంలో సైనిక సరఫరాలను భారత్ వదులుకోలేదు. కానీ అదే సమయంలో మోడీ కీవ్ పర్యటన, రాజ్‌నాథ్ సింగ్ అమెరికా యాత్ర ప్రభుత్వం చేపట్టిన నూతన మార్గం ఏమిటో చెబుతున్నాయి. అమెరికాతో భారత్ విదేశాంగ విధానంలో చెప్పుకోదగిన మార్పును సూచిస్తున్నాయి. దీర్ఘకాల కోణంలో రష్యాపై ఆధారపడే పరిస్థితిని తగ్గించుకోవడానికి మోడీ ప్రభుత్వం సుముఖంగానే వుందని సంకేతమిస్తున్నాయి. అయితే, అటువంటి ధోరణి సరిహద్దుల్లో ఉద్రిక్తలను మరింత పెంచేందుకు దారితీసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చైనా మరింత అసహనంగా వ్యవహరించే అవకాశం ఉంది.అర్ధాంతరంగా ప్రధాని నరేంద్ర మోడీ జరిపిన యుద్ధం పీడిత ఉక్రెయిన్ పర్యటనను 'చరిత్రాత్మకం'గా ప్రచారం చేసుకుంటున్నా దౌత్యపరంగా నిర్దిష్టమైన వ్యూహం లోపిస్తున్నట్లు కనిపిస్తోంది. ఉక్రెయిన్ పర్యటన పూర్తి కాగానే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఫోన్ చేసి ఆయనను ప్రశంసించడం, అమెరికా మీడియా పొగడ్తలతో నింపేయడం గమనిస్తే అమెరికా వత్తిడుల కారణంగానే ఆయన ఈ పర్యటన జరిపారని అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతున్నది. అంతకు ముందు జులైలో జరిపిన రష్యా పర్యటన పట్ల అమెరికా తన ఆగ్రహాన్ని బహిరంగంగానే వ్యక్తం చేసింది. వాషింగ్టన్‌లో నాటో 75వ వార్షికోత్సవ సదస్సు జరుగుతున్న సమయంలో ఆయన పుతిన్‌తో విందారగించడాన్ని సహింపలేకపోయింది.పొరుగు దేశాలలో జరుగుతున్న రాజకీయ మార్పులలో అమెరికా ప్రత్యక్ష ప్రమేయం స్పష్టంగా కనిపిస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కాగానే ఇమ్రాన్ ఖాన్ రష్యా పర్యటన జరపడాన్ని అమెరికా సహించలేకపోయింది. ఆ తర్వాత ఆయన అధికారం కోల్పోవడమే కాకుండా జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. బంగ్లాదేశ్‌లో సైతం అమెరికా కన్నెర్ర చేయడంతోనే షేక్ హసీనా దేశం వదిలిపోవాల్సి వచ్చింది. ఈ పరిణామాలతో అమెరికాతో ఘర్షణకు భారత్ సిద్ధంగా లేదు. 1971 యుద్ధానికి ముందు వైట్ హౌస్‌కు వెళ్లి, కొన్ని వేలాది కి.మీ దూరం నుండి వర్ధమాన దేశాలపై పెత్తనం చేయాలి అనుకొంటే సాగదని నేరుగా అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌ను హెచ్చరించివచ్చిన ఇందిరా గాంధీ వంటి బలమైన రాజకీయ నాయకత్వం నేడు దేశం లో లేదు. అందుకనే మోడీ రష్యా పర్యటన తర్వాత రెండు రోజులకే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్‌ను కలుసుకున్నారు.వ్యూహాత్మక కలయికకు ఇండియా తీవ్రంగానే కట్టుబడి వుంటుందని చెప్పడం, టోక్యోలో జరగబోయే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరవుతుందని హామీ ఇచ్చారు. టోక్యోలో అమెరికా విదేశాంగ కార్యదర్శిని మన విదేశాంగ మంత్రి జైశంకర్ కలిసి అమెరికాను బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ సమావేశాల తర్వాతనే మోడీ ఉక్రెయిన్ పర్యటన తెరపైకి వచ్చింది. పైగా గుజరాత్ ముఖ్యమంత్రిగా పదేళ్ళపాటు అమెరికా, ఐరోపా దేశాలలో ప్రవేశించకుండా 'నిషేధం' ఎదుర్కొన్న నరేంద్ర మోడీని 'కౌగలింతలు', 'గ్రూప్ ఫోటోలు', 'ప్రవాస భారతీయులతో సంబరాలు' వరకు మాత్రమే ఈ దేశాలు పరిమితం చేస్తున్న వాస్తవాన్ని గ్రహించలేకపోతున్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి సొంతంగా మెజారిటీ సాధింపలేకపోవడంతో ప్రజాకర్షణ కోల్పోయిన నేతగా మిగిలిన మోడీ రష్యా అందించే అత్యున్నత పౌరపురస్కారం అందుకోవడం ద్వారా అంతర్జాతీయ నేతగా మరోసారి ప్రజల దృష్టి ఆకర్షించడం కోసం జులైలో హడావుడిగా రష్యా పర్యటన జరిపారు.అయితే ఆ సమయమే అమెరికాకు ఆగ్రహం కలిగించింది. ఒక వంక అమెరికా ఆగ్రహాన్ని తట్టుకోలేరు, మరోవంక రష్యాతో వ్యూహాత్మక బాంధవ్యాన్ని వదులుకోలేరు.

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

మీరు కూడా సిద్ధం చేసుకోవాలి. వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లా స్థాయిలో తీసుకునే చర్యలకు అప్పటికప్పుడే నిధులు విడుదల చేస్తాం.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన చేసిన నేపథ్యంలో, ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. దాంతో, శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి జిల్లాల్లోని విద్యాసంస్థలకు రేపు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలకు సోమవారం నాడు సెలవు ప్రకటించినట్టు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అల్లూరి జిల్లా కలెక్టర్ కూడా విద్యాసంస్థలకు సెలవుపై స్పందించారు. జిల్లాకు భారీ వర్షసూచన ఉందని తెలిపారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు వాగులు, కాలువలు దాటేందుకు ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు.కాగా, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరో 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారనుందని ఐఎండీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇవాళ, రేపు కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఏలేరు ప్రాజెక్టు స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండాలని స్పష్టం చేశారు. కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా చూసుకోవాలని సూచించారు. ఆహారం, తాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణనష్టం లేకుండా చూసుకోవాలని తెలిపారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలకు నచ్చచెప్పి పునరావాసా కేంద్రాలకు తరలించాలని చంద్రబాబు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వరదలు, వర్షాలపై ప్రజలకు అలర్ట్ సందేశాలను ఫోన్ ద్వారా పంపాలని సూచించారు. నాగావళి, వంశధార నదులకు వరద ప్రవాహం పెరిగే అవకాశముందని తెలిపారు. ఇక విశాఖలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నెంబర్లు 0891-2590102, 0891-2590100 కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం ప్రకాశం బ్యారేజిని సందర్శించారు. అక్కడ జరుగుతున్న గేట్ల మరమ్మతు పనులను పరిశీలించారు. వరదల కారణంగా కొన్ని బోట్లు కొట్టుకువచ్చి ప్రకాశం బ్యారేజి గేట్లను బలంగా ఢీకొట్టిన సంగతి తెలిసిందే. దాంతో 67, 69 నెంబరు గేట్లకు డ్యామేజి అయింది.

ఈ నేపథ్యంలో, దెబ్బతిన్న గేట్లకు నిన్న కొత్త కౌంటర్ వెయిట్లు అమర్చారు. మిగిలిన మరమ్మతు పనులు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో, ప్రకాశం బ్యారేజి వద్దకు వచ్చిన సీఎం చంద్రబాబు ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల నిపుణుడు కన్నయ్య నాయుడితో మాట్లాడారు. కొత్తగా అమర్చిన కౌంటర్ వెయిట్ల వద్ద జరుగుతున్న పనులపై ఆరా తీశారు. అనంతరం, ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా నది వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

## ఎపికి పొంచి ఉన్న వాయుగుండం

అధికారులు వివరించారు. దీని ప్రభావంతో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు, ఆది, సోమవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి సీతారామరాజు, జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వివరించారు.ఆదివారం నాడు ఏలూరు, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కృష్ణా జిల్లా, డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లిలో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు.. కురిసే అవకాశాలున్నాయి.విజయవాడ నగరంలో గత రాత్రి మరోసారి భారీవర్షం కురిసింది.

సహాయ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. జక్కంపూడి కాలనీ, అంబాపురం వెళ్లే రూట్లో ఇంకా నీళ్లున్నాయి. కృష్ణా జిల్లాలో విస్తారంగా వానలు పడుతున్నాయి.పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని, రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండగా మారే అవకాశం ఉందని పేర్కొంది.

ఒడిశాలోని పూరీ, పశ్చిమ బెంగాల్ లోని దిఘా మధ్య ఇది తీరం దాటొచ్చని ఐఎండీ అంచనా వేసింది.కాగా, వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని... నేడు అల్లూరి సీతారామరాజు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వివరించింది.

విశాఖ, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఇప్పుడు భారీ వర్ష సూచనతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

## వరదలలో 45 మంది మృతి

దెబ్బతిన్నాయి. 558 కిలో మీటర్ల అర్బన్ రోడ్లు ధ్వంసమయ్యాయి. 78 చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయి. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. ఏపీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఉప్పొంగిన వరదలతో పెద్ద సంఖ్యలో జనాలు ప్రాణాలు కోల్పోయి. . 1,69,370 ఎకరాల్లో పంట, 18,424 ఎకరాల్లో ఉద్యాన వన పంటలకు నష్టం జరిగిందని ప్రభుత్వం పేర్కొంది. మొత్తం 2 లక్షల 34 వేల మంది రైతులు నష్టపోయారని ప్రభుత్వం పేర్కొంది. 60 వేల కోళ్లు, 222 పశువులు చనిపోయాయని వివరించింది.వరదల కారణంగా 22 సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయని ప్రభుత్వం పేర్కొంది. 3,973 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయని, 78 చెరువులకు, కాలువలకు గండ్లు పడ్డాయని వివరించింది. వర్షం వరదలతో 6,44,536 మంది నష్టపోయినట్టు ప్రభుత్వం అంచనా వేసింది. 193 రిలీఫ్ క్యాంపుల్లో 42,707 మంది ఆశ్రయం పొందుతున్నట్టు వివరించింది. వరద బాధితులను ఆదుకునేందుకు 50 ఎన్‌డీఆర్ఎఫ్ డీఆర్ఎఫ్ టీమ్‌లు రంగంలోకి దిగాయని పేర్కొంది. 6 హెలికాప్టర్లు పనిచేస్తున్నాయని, 228 బోట్లను సిద్ధం చేసినట్టు ప్రభుత్వం వెల్లడించింది. 317 మంది గజ ఈతగాళ్లను రంగంలో దింపామని, కృష్ణా నదికి 3 లక్షల 16 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చిందని తెలిపింది.

## వరద బాధితుల వైద్య సేవలపై మంత్రి సత్యకుమార్ ఆరా

కలుసుకుని అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ... కాచి చల్లార్చి వడబోసిన నీటినే బాధితులు తాగాలని సూచించారు. వైద్య శిబిరాలకు వచ్చిన వారికి అత్యవసర మందుల కిట్లను పంపిణీ చేశారు. గాయాలతో వైద్య శిబిరాలకు వచ్చే వారికి టీటీ ఇంజక్షన్‌లను కూడా అందుబాటులోకి తేవాలని ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు జారీ చేశారు.ఈ శిబిరాల ద్వారా అందుతున్న వైద్య సేవలపై బాధితులు సంతృప్తిని వ్యక్తం చేసినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలను మంత్రి సత్యకుమార్ పరిశీలించారు. తన సొంత నియోజకవర్గం ధర్మవరం నుంచి స్పందన ఆస్పత్రి ఎం.డీ డాక్టర్ బషీర్ తీసుకు వచ్చిన 3వేల దుప్పట్లను వరద బాధితులకు మంత్రి సత్యకుమార్ పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతగా పలు సంస్థల యాజమాన్యాలు బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు.

**ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి : మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

ఏపీలో భారీ వర్షాల నేపథ్యంలో పెరుగుతున్న వరద దృష్ట్యా అధికార యంత్రాంగాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అప్రమత్తం చేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 3. 4 లక్షల క్యూసెక్కులు దాటి వరద నీరు ప్రవహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కి అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సహాయక చర్యల్లో వేగం పెంచాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు.

## వరద బాధితులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోటీ విరాళం

అధ్యక్షుడిగా, బోర్డులోనే ఇతర పదవులకు సంబంధించి పానెల్ సభ్యుల ఎన్నికను నిర్వహించారు.అయితే ఏసీఏకు నామినేషన్ల కు సంబంధించి ఎంపీ కేసునేని శివనాద్ ప్యానల్ తప్పా, ఇంకెవరు పోటీకి ముందుకు రాలేదు. దీంతో ఏసీఏ నూతన అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని శివనాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ ఆదివారం ప్రకటించారు. అలాగే ఏసీఏ ప్యానల్ కు సంబంధించి కేశినేని శివనాద్ ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.ఏసీఏ ఉపాధ్యక్షుడిగా వెంకట ప్రశాంత్, కార్యదర్శిగా ఎస్ సతీష్ ఎన్నికయ్యారు.

ఏసీఏ జాయింట్ సెక్రటరీగా బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఎన్నిక కాగా కోశాధికారిగా దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్లుగా విష్ణు తేజ లు ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల క్రికెట్ క్రీడాకారులు, అభిమానుల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు, అభినందనలు కేశినేని శివనాద్ ప్యానల్ కు వెల్లువెత్తుతున్నాయి.

**అన్ని ప్రాంతాలలో క్రికెట్ కు వసతులు కల్పిస్తాం..**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో క్రికెట్ కోసం అవసరమైన వసతులన్నీ కల్పిస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కేశినేని శివనాద్ ప్రకటించారు. ఏ సి ఏ నూతన కార్యవర్గం ఎన్నికైన నేపథ్యంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఏసీఏ తొలి నిర్ణయం గా కోటి రూపాయల విరాళాన్ని సీఎం సహాయ నిధికి అందించనున్నట్లు ప్రకటించారు. వరద తాకిడికి బాధితులుగా మిగిలిన వారి సహాయార్థం ఏసీఏ తరపున కోటి రూపాయల విరాళం ఇస్తున్నట్లు తెలిపారు. ఏసీఏ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభ పరిణామం అన్న ఆయన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు.ఇప్పటి వరకు ఏపీలో కేవలం విశాఖపట్నంలోనే అంతర్జాతీయ మ్యాచులకు వేదికగా ఉండేదని, అయితే మంగళగిరి, కడపలో కూడా అంతర్జాతీయ మ్యాచులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్రీడాకారులు అందరికీ న్యాయం జరిగేలా చూస్తూ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసే విధంగా ఏసీఏ పని చేస్తుందన్నారు.

## సహా సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజలు ఆయనను అభినందించారు

నిన్న (శనివారం) గండి పూడ్చివేత పనులు పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ .. ప్రజల కోసం మీరు చూపిస్తున్న నిబద్ధత అభినందనీయమంటూ మంత్రి నిమ్మలను కొనియాడారు. ఓ రాత్రి సమయంలో భారీ వర్షం, గాలి వస్తున్నా గొడుగు పట్టుకుని మరీ వర్షంలోనే నిమ్మల పనులు పర్యవేక్షించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. దీనిపై నెటిజన్లు సైతం నిమ్మలను అభినందించారు. కాగా, బుడమేరు గండ్లు పూర్చివేత పనులు పూర్తి అయిన తర్వాత మంత్రి నిమ్మల చంద్రబాబును కలిశారు. పనులు జరిగిన తీరును వివరించారు.

మూడు గండ్లను పూర్తిగా పూడ్చి వేశామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని వివరించారు. ఈ సందర్భంగా గుడ్ జాబ్ రామానాయుడు అంటూ చంద్రబాబు ఆయన్ను ప్రశంసించారు. ఇదే సందర్భంలో గండ్లు పూడిక పనుల్లో పాల్గొన్న ఇరిగేషన్ అధికారులను సైతం సీఎం అభినందించారు.

## వామ్మో వచ్చేసింది.. భారత్‌లో మంకీపాక్స్ అలజడి.. అనుమానిత

మానవుడి పుట్టుక కోతి నుంచే అంటారుకదా....ఇప్పుడా కోతి నుంచి వచ్చిన మహమ్మారి మానవుడి జీవితాన్ని ఆందోళనలో పడేసింది. కోతుల నుంచి మనుషులకు వ్యాపించే ఆ వైరస్.. ప్రపంచాన్ని డేంజర్ జోన్‌లో పడేసింది. దానిపేరే మంకీ పాక్స్ %మానవుడి పుట్టుక కోతి నుంచే అంటారుకదా.ఇప్పుడా కోతి నుంచి వచ్చిన మహమ్మారి మానవుడి జీవితాన్ని ఆందోళనలో పడేసింది. కోతుల నుంచి మనుషులకు వ్యాపించే ఆ వైరస్.. ప్రపంచాన్ని డేంజర్ జోన్‌లో పడేసింది. దానిపేరే మంకీ పాక్స్ (%వీజూశీఞ%). ఇంతకాలం అదెక్కడో ఆఫ్రికాలో పుట్టింది. ఆఫ్రికా గ్రామాల్లోనే వేళ్లూనుకుపోయింది. మనదాకా ఎందుకు వస్తుందిలే అని ఇన్నాళ్లూ తాత్సారం చేశం. కానీ అది ఆఫ్రికా ఖండం దాటుకుని.. మన ఆసియా దాకా వచ్చేసింది. అంతటితో ఆగకుండా మన దేశంలోకి కూడా అడుగుపెట్టింది. ప్రస్తుతం %వీజూశీఞ% (మంకీపాక్స్) మహమ్మారి తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవలే భారత్ కు వచ్చిన ఒక యువకుడికి మంకీపాక్స్ వైరస్ లక్షణాలను గుర్తించారు. క్షణాలను బట్టి.. %వీజూశీఞ% అనుమానిత కేసుగా గుర్తించినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. ప్రస్తుతం రోగిని ఆసుపత్రిలో ఐసోలేషన్ లో ఉంచినట్లు ప్రభుత్వం తెలిపింది.. యువకుడి పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.రోగి నుంచి రక్త నమూనాలను సేకరించి ఎంపాక్స్ నిర్ధారణ కోసం ల్యాబ్ కు పంపించామని, ఫలితాలు రావాల్సి ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇదే సమయంలో వ్యాధి సంక్రమణ మూలాలను గుర్తించేందుకు కాంటాక్ట్ ట్రేసింగ్ కొనసాగుతోందని కేంద్రం వెల్లడించింది.. ఈ వ్యాధి తీవ్రతపై జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ముందస్తుగానే అంచనాలు వేసిందని ఆందోళన చెందాల్సి అవసరం లేదని పేర్కొంది.. ఇటువంటి కేసులు వెలుగు చూసిన సందర్భంలో వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటనలో వెల్లడించింది.ఇదిలాఉంటే.. ప్రాణాంతక ఎంపాక్స్ వ్యాప్తి ఆఫ్రికా దేశాల్లో ఆందోళనకర రీతిలో ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికే 18 వేల అనుమానిత కేసులు, 926 మరణాలు సంభవించాయని నివేదికలు చెబుతున్నాయి.. కొత్తరకం కేసులు ఇప్పటివరకు 258 నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

మంకీపాక్స్ అనుమానిత కేసు నమోదు కావడంతో భారత్ కూడా అప్రమత్తమైంది. ఎయిర్‌పోర్టులు, రేవుల ద్వారా దేశంలోకి ప్రవేశించే వారిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశాలిచ్చారు.. అలాగే మంకీపాక్స్ వైరస్‌ను గుర్తించేందుకు వీలుగా దేశంలో 32 ప్రత్యేక లాబ్స్ ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఈ వైరస్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ఆస్పత్రుల్లో తగిన మౌలిక సదుపాయాలు రెడీ చేసుకోవాలని ఇప్పటికే కేంద్ర రాష్ట్రాలను హెచ్చరించింది. ఆఫ్రికా దేశాల్లో ప్రబలుతున్న మంకీపాక్స్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది.

## ప్యాలస్‌లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?

కథ అందరికీ తెలిసిందేనన్నారు. అప్పట్లో బుడమేరు ఆధునికీకరణకు చంద్రబాబు రూ.464 కోట్లు కేటాయించారని, పనులు కూడా ప్రారంభించారని లోకేశ్ గుర్తుచేశారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆ పనులను నిలిపివేశారని, ప్రస్తుత వరదలకు కారణమయ్యారని మండిపడ్డారు. ఆధునికీకరణ, మరమ్మతు పనులను జగన్ ఆపేయగా.. ఆయన పార్టీ నేతలు దాదాపు 600 ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పారు. బుడమేరుకు 2022 లోనే గండి పడినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ గాలికి వదిలేశారని ఆరోపించారు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారని చెప్పారు. బుడమేరు పొంగడానికి కారణం జగనేనని, ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని ఆరోపించారు. జగన్ పాలనా వైఫల్యాలు నేడు జనాలనుకష్టాల్లోకి నెట్టాయని వివరించారు. సమస్యలన్నీ అధిగమిస్తామని, వరద బాధితులు అందరికీ సాయం అందించే వరకూ టీడీపీ ప్రభుత్వ యంత్రాంగం విశ్రమించబోదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

## ఒక్క పులిహోరా ప్యాకెట్ అయినా పంచారా

అధికారికంగా ప్రకటించాం. 2022లో గత వైసీపీ ప్రభుత్వం గణేష్ మండపాలపై వసూళ్లను గురించి చెప్పడాన్ని విపక్షానికి చెందిన సోషల్ మీడియా ఏమీ దొరక్క విష ప్రచారం చేస్తోంది. అంటూ అనిత వివరణ ఇచ్చారుఇక, విజయవాడలో ఇంకా కొన్ని చోట్ల నీరు నిలిచే ఉందని వెల్లడించారు. వరద ముంపు బాధితులకు ఆహారం, నీరు సరఫరా చేస్తున్నామని... ఉదయం వేళల్లో టిఫిన్లు, మంచినీరు, పాల ప్యాకెట్లు అందించామని అనిత వివరించారు. నగరంలోని ముంపు కాలనీల్లో 170 వాటర్ ట్యాంకులు తిరుగుతున్నాయని, వాటర్ ట్యాంకులు రోజూ వందల ట్రిప్పులు తిరుగుతున్నాయని తెలిపారు. అగ్నిమాపక దళం సాయంతో ఇప్పటివరకు 27 వేలకు పైగా ఇళ్లలో బురదను తొలగించినట్టు అనిత పేర్కొన్నారు. డ్రోన్లతో ఆహారం సరఫరాతో పాటు, క్లోరినేషన్ ప్రక్రియ కూడా చేపట్టామని వెల్లడించారు. కేవలం డ్రోన్ల సాయంతోనే లక్షకు పైగా ఆహార ప్యాకెట్లను బాధితుల వద్దకు చేర్చామని స్పష్టం చేశారు.వినాయకచవితి మండపాలకు ఎలాంటి చలానాలు విధించలేదని వెల్లడించారు. మండపాలకు డబ్బులు వసూలు చేసే జీవో తీసుకువచ్చింది జగన్ ప్రభుత్వమేనని అనిత ఆరోపించారు. సీఎం చంద్రబాబుకు ఈ విషయం తెలియగానే, ఒక్క రూపాయి కూడా వసూలు చేయవద్దని స్పష్టం చేశారని వెల్లడించారు.

## నిందితుడితో ఆర్‌జీ కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్‌కు నేరపూరిత సంబంధాలు

ప్రభుత్వానికి నష్టం చేకూర్చగా అతడికి, సహ నిందితులకు మాత్రం లబ్ధి జరిగిందని వివరించింది. ఆసుపత్రిలో ఆర్థిక అవకతవకలకు సంబంధించి సీబీఐ ఇప్పటికే ఘోష్, ఇద్దరు వ్యాపారులు, అతడి సెక్యూరిటీ సిబ్బందిని అరెస్ట్ చేశారు. ముర్షీదాబాద్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పనిచేస్తున్నప్పటి నుంచే అరెస్ట్ అయిన ఇద్దరు వ్యాపారులతో ఘోష్‌కు సంబంధాలున్నాయని సీబీఐ పేర్కొంది. వారితో ఘోష్‌కు ఉన్న సన్నిహిత సంబంధం కారణంగానే ఆర్‌జీ కాలేజీకి మెటీరియల్ సరఫరా చేసే కాంట్రాక్ట్‌లు దక్కించుకున్నారని తెలిపింది. అంతేకాదు, తన సెక్యూరిటీ గార్డు భార్య సంస్థకు ఆసుపత్రిలో కేఫ్ కాంట్రాక్ట్ ఇచ్చినట్టు సీబీఐ పేర్కొంది.

## మరో ప్రాణాంతక వైరస్...

మరో ప్రాణాంతక వైరస్ కూడా ఉనికిని చాటుకున్నట్టు ది న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ వెల్లడించింది. దీన్ని వెట్ ల్యాండ్ వైరస్ అని పిలుస్తున్నారు. ఇది మెదడుపై ప్రభావం చూపుతుందని, ప్రాణాంతకమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది కీటకాల ద్వారా మానవులకు సంక్రమిస్తుందట. ఇది ఐదేళ్ల కిందటే బయటపడింది. తొలిసారిగా జిన్ జౌ నగరంలో 61 ఏళ్ల వృద్ధుడిలో కనుగొన్నారు. ఈ వైరస్ కారణంగా రోగిలో జ్వరం, వాంతులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే... ఇది యాంటీబయాటిక్ ఔషధాలకు కూడా లొంగని మొండి వైరస్ అని పరిశోధకులు అంటున్నారు. ఈ వెట్ ల్యాండ్ వైరస్ గొర్రెలు, పందులు, గుర్రాల్లో పేల ద్వారా వ్యాప్తి చెందుతుందని, తీవ్ర ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని గుర్తించారు. ఇది మెదడుపై ప్రభావం చూపుతుందని, తద్వారా రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదముందని వైద్య నిపుణులు వివరించారు.

## అమెరికాలో రాహుల్‌గాంధీకి ఆత్మీయ స్వాగతం

**పెన్ పవర్, అమెరికా :** మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని డల్లాస్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం లభించింది. అక్కడ ఆయనకు భారతీయ ప్రవాసులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐవోసీ) సభ్యులు ఆయనకు ప్రేమపూర్వక స్వాగతం పలికారు. ఈ ఫొటోలను షేర్ చేసిన రాహుల్.. డల్లాస్‌లో తనకు ఆత్మీయ స్వాగతం లభించినందుకు సంతోషిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే అర్థవంతమైన చర్చలు, అంతర్ దృష్టితో కూడిన సంభాషణల్లో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించడం ఇదే తొలిసారి. నేడు డల్లాస్‌లో ఉండనున్న రాహుల్ రేపు (సోమవారం), ఎల్లుండి (మంగళవారం) వాషింగ్టన్ డీసీలో పర్యటిస్తారు. అంతకుముందు రాహుల్ పర్యటనపై ఐవోసీ చీఫ్ శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. ఎన్ఆర్ఐలు, సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మీడియా, రాజకీయ నాయకులతో సహా భారతీయ ప్రవాసులు రాహుల్‌కు స్వాగతం పలికేందుకు ఆసక్తిగా ఉన్నారని, చర్చల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

## నూతన ఏ.పీ.ఎస్.ఆర్టీసీ బస్సులను
# ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే

**డ్రైవర్ గా మారి ఆర్టీసీ బస్సును నడిపిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి 4 ఏ.పీ.ఎస్.ఆర్టీసీ నూతన బస్సులను రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి, ఆర్టీసీ బస్సును నడిపి బస్సులను ప్రారంభించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ... 1977లో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పడిందని అప్పట్లోనే జిల్లాలో గిద్దలూరు డిపో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నాలుగు నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ప్రారంభించడం జరిగింది అన్నారు. గతంలో 84 బస్సులు ఉన్న గిద్దలూరు డిపోకు ప్రస్తుతం 73 బస్సులే ఉన్నాయని అన్నారు. గతంలో రాబడి జిల్లాలో రెండవ స్థానంలో ఉన్న గిద్దలూరు డిపో ప్రస్తుతం వెనకబడిందని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గిద్దలూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులతో యూనియన్ నాయకులతో డిపో మేనేజర్ తో కలిసి గిద్దలూరు డిపోను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కేవలం ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం గిద్దలూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ డిపో ఆవరణలో మొక్కను నాటారు. త్వరలోనే గిద్దలూరు ఏపిఎస్ ఆర్టీసీ డిపోను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల చంద్రశేఖర్, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, ఆర్టీసీ యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు భారీగా విరాళాలు






**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 8:**

విజయవాడలో వరదల కారణంగా నష్టపోయిన వారికి సాయమందించేందుకు మున్సిపల్ కాంట్రాక్టర్లు ముందుకొచ్చారు. మొత్తం లక్ష రూపాయల విరాళాన్ని, చెక్కు రూపంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఆదివారం అందించారు.

నల్లూరి సుబ్బారావు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, వడ్డివల్లి వెంకట్రావు, రావి వెంకటేశ్వర్లు, దారం మాల్యాద్రి, పెట్లూరి సుబ్బారావు, గొంది నరసింగరావు, పొడపాటి నాగేశ్వరరావులు 10 వేలు రూపాయలు చొప్పున విరాళం ఇచ్చారు. కంద్రా నరసయ్య, రావి శ్రీనులు 5 వేలు చొప్పున సాయం అందించారు.

**ప్రణవి హాస్పిటల్స్ 50,000 వితరణ....** ప్రణవి చిన్నపిల్లల మరియు కంటి హాస్పిటల్ డాక్టర్లు కే నవీన్ కుమార్, నల్లూరి ప్రశాంతి విజయవాడ వరద బాతుల సహాయార్థం 50 వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే నాగేశ్వరావుకు అందజేశారు.

**షిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ వితరణ...** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు శిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కు అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు పెట్లూరు సుబ్బారావును ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. విరాళాలు అందజేసిన అందర్నీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# కాసులు ఇచ్చుకో...
# కావల్సినంత తవ్వుకో...!

**పట్టపగలే తరలిస్తున్న ఇసుక, మట్టి, గ్రావెల్ -ప్రకృతి సంపద దోపిడీకి గురవుతున్నా అడ్డుకునే వారు ఉంటే ఒట్టు**

**మామూళ్ల మత్తులో మూలుగుతున్న అధికారులు**

**అడిగింది ఇవ్వండి అందినకాడికి దోచుకోండి అన్నట్లు అధికారుల ప్రవర్తన -అధికారుల తీరుపై వ్యక్తం అవుతున్న తీవ్ర ఆరోపణలు**







**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 8**

కాసులు ఇచ్చుకో.. కావాల్సినంత తవ్వుకో అన్న సూత్రం కందుకూరు నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమంగా తరలిస్తున్న వారికి బాగా కలిసొస్తుంది. మట్టి, గ్రావెల్, ఇసుకకు ఉన్న డిమాండ్ ను ఆసరాగా చేసుకుంటున్న కొంతమంది ఈ వ్యాపారాన్ని ఆర్థిక వనరుగా మార్చేసుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి ముచ్చటగా మూడు నెలలు కాకపోయినా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టేసుకుందామన్న దోరణిలో వీరు వ్యవహరిస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నా ధనదాహంతో కొంతమంది బరితెగింపుగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఈ దోపిడీ జరుగుతుంది. ఈ దోపిడీని అడ్డుకోవాల్సిన అధికారులు కాసులు పుచ్చుకుని మాకెందుకు మా డబ్బులు మాకు వచ్చాయి కదా అంటూ దోస్తీ కట్టి పరోక్షంగా సహకారం అందిస్తున్నారు. సెబ్ అధికారుల కళ్ళ ముందు అక్రమంగా ఇసుక తరలిస్తున్న అడ్డుకోలేని పరిస్థితి నెలకొంది. అధికారుల మౌనవ్రతాన్ని చూసి ప్రజలు నోరెళ్ల బెడుతున్నారు. మరోవైపు పోలీసుల సైతం ట్రాక్టర్లను పట్టుకొని కాసులు తీసుకొని వదిలేస్తున్న సంఘటనలు ఉన్నాయంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఏమి చేస్తే మేలు జరుగుతుంది... ఎలాంటి పథకాలు అమలుచేస్తే ప్రజలు ఆనందంగా జీవిస్తారు.. పరిపాలనలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు సులభతరంగా సేవలు అందించవచ్చో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి లభించాలి అంటే ఏ విధంగా అడుగులు వేయాలి అన్న దిశగా అడుగులు వేస్తుంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలు, ఆలోచనలకు విరుద్ధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి మచ్చ ఏర్పడేలా ఉంది. ప్రధానంగా కందుకూరు నియోజకవర్గంలో ప్రకృతి సంపదను దోపిడి చేసి కోట్లు కూడబెట్టుకోవడమే తమ పనిగా కొందరు భావించి ఇసుక, గ్రావెల్, మట్టి దోపిడీకి తెరలేపేశారు. ఎవరికి వారుగా ప్రకృతి సంపదను దోపిడి చేస్తూ ప్రభుత్వానికి ఉన్న మంచి పేరును మూడు నెలల కాలంలోనే బజారున పెట్టేస్తున్నారు. పట్టపగలే ఇసుక, మట్టి, గ్రావెల్ ను ట్రాక్టర్లకు జేసీబీలతో లోడ్ చేసి తరలిస్తున్నారు. ప్రభుత్వ భూములు, కొందరు పొలాలను కొనుగోలు చేసి నిబంధనలకు విరుద్ధంగా విలువైన మట్టి, గ్రావెల్ విచ్చలవిడిగా ట్రాక్టర్లకు నింపుకుని తరలిస్తున్నారు. గ్రావెల్ విపరీతంగా తరలిస్తున్న రెవిన్యూ, మైనింగ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. విచ్చలవిడిగా సాగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై అధికారులు తూతూ మంత్రంగానే చర్యలు చేపడుతున్నారే తప్ప అక్రమార్కులకు అడ్డుకట్ట వేసే విధంగా కొరడా ఝులిపించక పోవడంతో వారికి కలిసిచ్చిన అవకాశంగా మారిపోతుంది. వినియోగించి మట్టి, గ్రావెల్ అవసరం కలిగిన వారితో ఒప్పందాలు కుదుర్చుకుని పట్టపగలే దోపిడీకి తెరలేపేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న ప్రకృతి సంపద దోపిడీపై ప్రజల నుండి తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్న క్రమంలో పార్టీ అధినాయకత్వం మేల్కొని ఈ అక్రమార్కులకు అడ్డుకట్ట వేయపోతే మరిన్ని విమర్శలు ప్రజల నుండి వ్యక్తమయ్యే అవకాశాలు లేకపోలేదు.

## కొత్తపట్నం తీర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**వినాయక నిమజ్జనాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత.**

**నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అపశ్రుతులు, అవాంతరాలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు**

**ప్రశాంత వాతావరణంలో సురక్షిత వినాయక నిమజ్జనం**

**ప్రతి ఒక్కరూ సహకరించాలి**



**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ఎవరైనా నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు.వినాయక చవితి ఉత్సవాల అనంతరం విగ్రహా నిమజ్జనాల దృష్ట్యా జిల్లాలో నిమజ్జనాలు అధికంగా జరిగే కొత్తపట్నం తీర ప్రాంతాలను ఆదివారం జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి సందర్శించి అక్కడ చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సజావుగా సాగిపోయేందుకు వీలుగా తీరంలోని పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియచేసారు.విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు,అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని,నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు చేసేలా చూడాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలని,ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, నిమజ్జన సమయంలో భక్తులు ఎక్కువ లోతుకు వెళ్లకుండా, చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా చూడాలని, నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళు ,,ఫ్లడ్ లైట్లు,లైఫ్ జాకెట్లు,నాటు పడవలు మొదలైనవి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.గజఈతగాళ్ల కు జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన టీ షర్ట్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియకు పోలీసు శాఖపరంగా అన్ని భద్రత మరియు బందోబస్త్ చర్యలు తీసుకున్నామని,భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులతో పాటు మెరైన్ పోలీసులను సేవలందిస్తారని, గజఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామని,నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వినాయక చవితి సందర్బంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించుకున్న విగ్రహాలను కాలువలు,చెరువులు,నదుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి,అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు.జిల్లా ఎస్పీ వెంట ఏ ఎస్ పి (అడ్మిన్) కె.నాగేశ్వర రావు,ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు,ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్,మెరైన్ ఎస్సై సుబ్బారావు,సిబ్బంది ఉన్నారు.

# సేవకు మరో పేరు టిడిపి మైనార్టీ సెల్ నాయకులు

**సయ్యద్ మోసిన్ నియాజీ**

**వరద బాధితులకు ఆపన్న హస్తం అందించిన మోసి**

**మైనార్టీ సెల్ నాయకులు మోసిన్ నియాజి ఆధ్వర్యంలో**

**500 కుటుంబాలకు ఆహార పొట్లాలు**

**మంచినీళ్లు పండ్లు పంపిణీ**

**సేవా దృకృథం కలిగిన నియాజీ లాంటి వ్యక్తి ఈ**

**ప్రాంతానికి గర్వ కారణం**

**సేవా కార్యక్రమాలు నిర్వహణలో దూసుకుపోతున్న**

**మోసిన్ నియాజి**











పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 8

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పిట్టలవారిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ మోసిన్ నియాజీ అన్నారు పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామం నుంచి విజయవాడలోని 64వ డివిజన్లో వరద ప్రభావిత ప్రాంతంలో ప్రజలకు ఆహార పొట్లాలు మంచినీరు పండ్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఆహార పొట్లలను పండ్లు మంచినీళ్లు అందించడం జరిగిందని తెలిపారు. తన సొంత నిధుల నుంచి 500 కుటుంబాలకు సాయం అందించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు మోదుగుల శంకర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా మోసిన్ నియాజీని ప్రత్యేకంగా అభినందించారు. తోటి వారు ఆపదలో ఉన్నారు అని తెలిసిన వెంటనే స్పందించే వ్యక్తి మోసిన్ కావడం సంతోషదాయకమన్నారు. గతంలో రైల్వే శాఖ మెంబర్గా పనిచేసిన సమయంలో ఎంతోమందికి సేవలందించారని గుర్తు చేశారు. చందోలు గ్రామంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి ఎంతోమందికి విద్యాదాతగా నిలిచారని కొనియాడారు. చిన్న వయసులో రాజకీయంలోకి అడుగుపెట్టడమే కాక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందంజలో ఉండటం ఈ ప్రాంతానికే గర్వకారణం అన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నత స్థాయిలో ఉండాలని తద్వారా మరింత మందికి సేవ చేసే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాపట్ల డివిజన్ 64 వ వార్డులో స్వయంగా పర్యటించి ఇంటింటికి వెళ్లి ఆహార పట్నాలు మంచినీళ్లు పండ్లు స్వయంగా అందజేశారు దీంతోపాటు స్థానికంగా ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఇక్కడ పరిస్థితులను వారు తెలియజేసిన సమస్యల గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ నాయబ్ కమల్ ,బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి పమిడి రవీంద్ర బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు కలకోట కిషోర్ రెడ్డి పిట్టలవానిపాలెం క్లస్టర్ ఇంచార్జి మోదుగుల శంకర్ రెడ్డి ముస్లిం ఐక్యవేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు మౌలా బేగ్, దరియా స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## పొదిలిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 8**

పొదిలిలో ఆదివారం నాడు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలను యుటిఎఫ్ జిల్లా నాయకులు పి బాల వెంకటేశ్వర్లు లాంఛనంగా ప్రారంభించారు స్వర్ణోత్సవాల సంబరాల్లో భాగంగా పాటల పోటీలను నిర్వహిస్తున్నారు.

## బంగారు పథకాల విజేత శ్రీనివాసరావును అభినందించిన మంత్రి వీరాంజనేయ స్వామి



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 8**

నేపాల్ దేశంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని మూడు బంగారపు పథకాలను సాధించిన శ్రీనివాసరావును రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేకంగా అభినందించారు నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ ఈత పోటీల్లో భారతదేశపు తరఫున తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి ప్రాతినిధ్యం వహించిన శ్రీనివాసరావు మూడు బంగారపు పథకాలను సాధించి భారత దేశ పరువు ప్రతిష్టలను మరింత ఇనుమడింప చేశారు కాగా ఆదివారం నాడు శ్రీనివాసరావు ఆదివారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి వీరాంజనేయ స్వామి బంగారు పతకాల విజేత శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో కూడా శ్రీనివాసరావు మరిన్ని విజయాలు సాధించి భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని మంత్రి వీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా షేక్ సైదా

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 8**



ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా షేక్ సైదా నియమితుల య్యారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి ఆదివారం నాడు ఉత్తర్వులు అందాయి కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పేరుపడ్డ సైదా పార్టీ అభివృద్ధికి గట్టి కృషి చేస్తున్నారు ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైదాను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించారు ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి ఎంతో కీలకమైన జిల్లా అధ్యక్ష పదవి అప్పగించిందని చెప్పారు కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకుని వచ్చే విధంగా తాను గట్టి కృషి చేస్తానని సైదా చెప్పారు తనపై నమ్మకం ఉంచి తనకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కార్గే, రాహుల్ గాంధీ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి తదితరులకు సైదా తన కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోగులకు ఉచిత భోజనం

### కార్యక్రమాన్ని ప్రారంభించిన బొజ్జల రిషితా రెడ్డి -ఏరియా ఆస్పత్రి అభివృద్ధి మా కుటుంబ భాధ్యత









**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.సెప్టెంబరు 08**

శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఉచిత బోధన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నుంచి ప్రతినిత్యం రోగులకు భోజనం అందించేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. ఆ మేరకు ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన మామగారు అయినా మాజీ మంత్రివర్యులు స్వర్గీయ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి స్థానికంగా 30 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు. తర్వాత ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులకు, వారి సహాయకులకు శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి ఉచితంగా భోజనం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే ఎందుకో ఈ కార్యక్రమం గత కొంతకాలంగా ఆగిపోయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలతో మళ్లీ రోగులకు ఉచిత భోజన వసతి కలపనకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. రోగులకు ఉచిత భోజనం నిరంతరాయంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్, మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల రవి,కన్నలి ప్రతాపరెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగామల్లి దుర్గా ప్రసాద్, చిటత్తురు బాలాజీ రెడ్డి,మునిరాజా యాదవ్ మరియు దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సూపరెంటెంట్ విజయ సారథి మరియు ఆలయ అధికారులు సిబ్బంది ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ చైర్మేన్ పదవి

# శనగ నారయణరెడ్డికి ఇవ్వాలి

**శనగనారయణరెడ్డి అభిమానుల విన్నపం**

**గత ముప్పై సంవత్సారాలుగా పార్టీకోసం అహోరాత్రులు కష్టపడి పనిచేసిన వ్యక్తి శనగ**

**పేద ప్రజల ఆశ జ్యోతి శనగ నారాయణరెడ్డి**

**బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే మనసున్న మనిషి**



**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ఎమ్మెల్యే హోదా తర్వాత మంచి ప్రోటోకాల్ హోదా కలిగిన పదవి ఏదైనా ఉందంటే అది మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అని చెప్పక తప్పదు.యర్రగొండపాలెం నియోజవర్గంలో టీడీపీ కోసం పని చేసిన నాయకులు చాలా మంది ఉన్నారు. ఈ సారి యర్రగొండ పాలెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జన రల్ కేటగిరీకి కేటాయించడంతో యర్రగొం డపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు ఆశావహులు పోటీ పడుతున్నారు. చైర్మన్ పదవి ఎంపిక అలస్యం అవుతుండడంతో నాయకుల్లో రోజురోజుకు ఉత్కంఠ పెరిగిపోతున్నది. అలాగే ప్రతీసారి చైర్మన్ పదవి పలుకుబడి ఉన్నవారికే దక్కుతుండటం విమర్శే. ఈసారి చైర్మన్ పదవి కోసం పుల్లల చెరువు మండలానికి చెందిన నాయకులు చాలామంది పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. ఏదైమైనా చైర్మన్ పదవి శనగ నారాయణ రెడ్డికే ఇవ్వాలని మండల ప్రజలు గట్టిగా కోరుతున్నారు. గత ముప్పై సంవత్సారాలుగా పార్టీకోసం అహోరాత్రులు కష్టపడి పని చేస్తూ, పార్టీకి విధేయుడుగా ఉంటూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆ సమస్యని పరిష్కరించడంలో శనగానారయణరెడ్డి ముందుండటం అందరికి తెలిసిందే. అంతే కాక గతంలో పుల్లల చెరువు మండల కన్వీనర్ గా పనిచేసిన అనుభవం ఉంది.మండలంలో పార్టీ ఏ కార్యక్రమాలు చేపట్టిన ముందుండి నడిపిస్తాడని పుల్లల చెరువు మండల టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఆయనను అభిమానిస్తు కోరుకుంటున్నారు. పార్టీ కార్యకర్తలు ఆర్థికంగా బాధపడుతున్నా ,ఏ కష్ట సమయంలో నైన నేనున్నానని భరోసా ఇచ్చే శనగా నారయణరెడ్డి అంటే పార్టీలకు అతీతంగా అందరికి ఇష్టమే.ఆయన చేతనైన సహాయం అందించడంలో వెనుకాడడు. పేదలకు అండగా ఉంటూ వారికీ ఏ కష్టం వచ్చిన ముందుటాడు. అంతే కాక యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరికి సుపరిచితుడు.సమాజసేవ చేయటంలో సహాయపడుతుంటాడు. నారయణ రెడ్డీ అయితేనే ఆ పదవికి సరైన వ్యక్తీ అని కార్యకర్తల అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు. పార్టీకి విధేయుడుగా ఉంటూ కార్యకర్తలకు అండగా నిలబడతాడని పేరు తెచ్చుకున్న నాయకుడు శనగ నారాయణ రెడ్డి.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఎక్కడ తలొగ్గలేదు.అలాంటి నాయకుడిని కాదని మిగత వాళ్ళకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ ఎలా ఇస్తారని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ యార్డ్ చైర్మేన్ గిరి శనగా నారయణరెడ్డికి ఇచ్చి ఆయన తెలుగుదేశం పార్టికి చేసిన సేవలకు బహుమతిగా గుర్తించాలని తెలుగుతమ్ముళ్ళు కోరుతున్నారు.

## జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు గురు స్వామిని సన్మానించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్, జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు గ్రహీత దాసరి గురుస్వామిని ఆదివారం గిద్దలూరులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి సుభద్రాదేవి జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా జిల్లా చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు ఉత్తమ ప్రధానోపాధ్యాయులు ,ఉత్తమ ఉపాధ్యాయులకు ఒంగోలులో అవార్డులు అందించి అభినందించారు. ఆ సందర్భంగా కొమరోలు మండలం అల్లినగరం లోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామికి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యా అవార్డు ప్రకటించి ఘనంగా సన్మానించి అభినందించారు. కాగా ఆదివారం గిద్దలూరు లోని విట్ట సుబ్బరత్నం కళ్యాణ మండపంలో గిద్దలూరు, కొమరోలు ,రాచర్ల మండలాలకు చెందిన ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేసి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని సన్మానించారు. ఆ సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు మండలం అల్లినగరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామిని శాలువా పూలమాలతో సన్మానించి అభినందించారు . అల్లినగరం హైస్కూలను కార్పొరేట్ స్థాయి పాఠశాలగా తీర్చిదిద్దారని , విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మంచి ఫలితాలు సాధిస్తున్నారంటూ దాసరి గురుస్వామి సేవలను ఆయన కొనియాడారు . సన్మానించిన గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి హెడ్మాస్టర్ దాసరి గురుస్వామి ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండలానికి చెందిన ఎంఈఓ లు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీ వేమిరెడ్డికి సీఎం అభినందనలు

## కోటి విరాళం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు
## మీ ఉదార సహకారానికి హృదయపూర్వక అభినందనలు
## వరద ప్రభావిత ప్రాంతాలకు మీ సాయం ఎంతో మేలు చేస్తుంది అంటూ వ్యాఖ్య
## ఈ మేరకు ప్రత్యేక లేఖ విడుదల చేసిన సీఎం చంద్రబాబు




Sri Nara Chandrababu Naidu

AMARAVATI
Date: 08-09-2024

CHIEF MINISTER

Sri/Smt : VEMIREDDY PRABHAKAR REDDY

I whole heartedly appreciate your generous contribution to Chief Minister's Relief Fund to support the distressed people of Andhra Pradesh especially people of NTR District who are badly affected by unprecedented floods. I am sure that this fund will be useful in supporting relief and restoration efforts of Government of Andhra Pradesh.

I once again thank you for pledging your support to mitigate the distress caused by the calamity.

With Warm Regards,

(NARA CHANDRABABU NAIDU)
Hon'ble Chief Minister
Government of Andhra Pradesh

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు సెప్టెంబర్ 8:**
మనసున్న దాత, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఇటీవల భారీ వరదలతో అతలాకుతలమై అల్లాడుతున్న బాధితుల సహాయార్థం కోటి రూపాయల విరాళం అందించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి కోటి రూపాయలు చెక్కును అందించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు విరాళం అందించిన వేమిరెడ్డి ని అభినందిస్తూ ప్రత్యేక లేఖను విడుదల చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన సహాయం రాష్ట్ర పునరుద్ధరణకు ముఖ్యంగా వరద బాధితులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి మీరు అందించిన ఉదార సహకారాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. కష్టాల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా ప్రజలు భారీ వరదలతో తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో మీరు అందించిన విరాళం బాధితులకు ఉపయోగపడుతుందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. వరదల వల్ల కలిగిన బాధను తగ్గించడానికి మీ మద్దతును అందించినందుకు నేను మరోసారి మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను సీఎం చంద్రబాబు అంటూ లేఖలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేకు మెమొంటో అందజేసిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 8**
కందుకూరు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 5వ తేదీన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల విశేషాలను తెలియజేసి మెమొంటోను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాలల ప్రతినిధులు ఘట్టమనేని హరిబాబు, గొర్రెపాటి రామారావు, ఓరుగంటి శివరామయ్య, పాలడుగు శ్రీను, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కీళ్ల నొప్పులకు ఫిజియోథెరపీ ఎంతో ఉపయోగకరం

### శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి, ఫిజియోథెరపిస్ట్, డాక్టర్ తాడి వలస దేవరాజు



**చీరాల, సెప్టెంబర్ 08,పెన్ పవర్**
కీళ్ల పనితీరును సంర క్షించడంలో, కీళ్ల నొప్పులను తగ్గించడంలో, సాధారణ జీవ న నాణ్యతను పెంచడంలో, రోగులకు ఫిజియోథెరపీ ఎంత గానో సహాయపడుతుందని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనే జింగ్ డైరెక్టర్, ఫిజియోథెరపిస్ట్, డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. ప్రపంచ ఫిజియోథెర పీ డే సందర్భంగా, చీరాల విఠ ల్ నగర్ లోని, చైతన్య మనోవి కాస కేంద్రం నందు, డైరెక్టర్ వెం కన్న బాబు అధ్యక్షతన, శ్రీ కా మాక్షి కేర్ హాస్పిటల్ మేనేజిం గ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజుని ఘనంగా సన్మానిం చారు. డాక్టర్ తాడివలస దేవ రాజుతో పాటు, ఫిజియోథెర పిస్ట్, ప్రిన్సిపాల్ మాధురిలను కూడా సన్మానించారు. సన్మాన కార్యక్రమం నిర్వహించి, ఫిజి యోథెరపీ ప్రాముఖ్యతను వివ రించారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పి టల్ వారు అందిస్తున్న, సహా య సహకారాలకు, చైతన్య మనోవికాస కేంద్రం డైరెక్టర్ వెంకన్న బాబు, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజయవాడ వరద బాధితుల సహాయ చర్యలో పాల్గొన్న డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య






**దర్శి,పెన్ పవర్ సెప్టెంబర్ 8**
గత ఎనిమిది రోజుల నుండి వర్షాలు పడి విజయవాడలో వరదలు వచ్చి సింగ్ నగర్ మరియు కొన్ని ప్రాంతాలలో నడుముల లోతున నీళ్లు ప్రవహిస్తుండగా వరద బాధితులు బయటికి రాలేకపోవటంతో డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య మరియు సాయి లు నిజమైన వరదబాధితులకి భోజనాలు మరియు వాటర్ బాటిల్స్ ని అందజేయడం జరిగింది. అదేవిధంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరద బాధితులకి భోజనాలనీ తయారుచేసి వారికి వడ్డించడం జరిగింది. అదేవిధంగా నీళ్లల్లో నీళ్ల నిలబడి వస్తువులు కొట్టుకొని పోయి పుస్తకాలు కొట్టుకొనిపోయి ఆస్తి నష్టం భారీగా జరిగింది. ఈ సందర్భంగా కెవి పిచ్చయ్య మాట్లాడుతూ నిజమైన వరద బాధితులకి భోజనాలు సక్రమంగా అందడం లేదని దీనినీ రాష్ట్ర ప్రభుత్వం గమనించి నిజమైన వరదబాధితులకి భోజనాలనీ మరియు వసతులని సమకూర్చి చనిపోయిన కుటుంబాలకి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఐదురోజుల పాటు డివైఎఫ్ఐ నాయకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు దాతల సహకారంతో ప్రతిరోజు వరద బాధితులకి భోజనాలనీ ఏర్పాటు చేశామన్నారు.

## ముంపు ప్రాంతాల్లోని వరద బాధితులకు అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థ





**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 8**
సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో దాతలు సహకారంతో విజయవాడ వరద కారణంగా ముంపునకు గురైన సముద్ర తీరానికి సమీపంలో ఉన్న ముంపు ప్రాంతాలైన పెదలంక, పెస రలంక, మధ్యగుడు, కిష్కింధ పాలెం లోని వరద బాధితులకు ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకూ అన్నదానం, పాలు, మజ్జిగ, బ్రెడ్ ప్యాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్లు,సైబాల్ డబ్బాలు, చిన్న పిల్లలకు డైఫర్లు, మహిళలకు స్టేఫ్రీలు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వరదల కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితుల పరిస్థితి చూస్తుంటే ఎంతో బాదేస్తుందని తెలిపారు.వరద కారణంగా పంటలు పూర్తిగా నష్టపోవడమే కాకుండా పిల్లల భవిష్యత్తుకు అవసరమైన సర్టిఫికేట్స్ మొత్తం పనికిరాకుండా పోవడం పట్ల వరద బాదితులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వరద బాధితులకు సేవలందించాననే సంతోషం కన్నా వరద ప్రభావం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను చూస్తే బాదేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్విరామంగా తమ సంస్థ సేవలు అందించడం జరిగిందని తెలిపారు. లంక గ్రామాల్లోకి తమ వాహనం వరద ప్రవాహం కారణంగా వెళ్ళలేక పోవడంతో అక్కడ నుంచి ట్రాక్టర్లో వెళ్లి వరద బాధితులకు సేవలు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ కార్తీక్, వారి శిష్యులు పాల్గొని సేవలు అందించడం జరిగింది.

## ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులుగా మహబూబ్ బాషా



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 8**
నెల్లూరు జిల్లా ముస్లిం ఐక్యవేదిక కందుకూరు నియోజకవర్గం అధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషా నియమితులయ్యారు. ముస్లింల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులుగా నియమించబడిన మహబూబ్ బాషా కు పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

## కంచర్ల శ్రీకాంత్‌ను కలిసిన తోకల వెంకటేశ్వర్లు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 8**
పట్టణంలోని ప్రకాశం కాలేజీలో శనివారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ని మోపాడు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటేశ్వర్లు ఎలా ఉన్నారని శ్రీకాంత్ ఆప్యాయంగా పలకరించారు.

## పొదిలి ఎస్ ఐ ను కలసిన జనసేన నాయకులు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 8**
పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను ఆదివారం నాడు జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువా, పూలదండతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు పేరూ శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ ఐ శైలజ, దుబాయ్ శ్రీను, లక్ష్మీ నరసింహ, అంజయ్య తదితరులు ఉన్నారు.



# ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసిన పంచాయతీరాజ్




**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

వరద ప్రభావిత ప్రజలకు అందించడం కోసం ప్రకాశం జిల్లా పంచాయతీరాజ్ విభాగం తరఫున పదివేల పులిహోర ప్యాకెట్లు,తాగునీరు బాటిళ్ళను ఆదివారం ఒంగోలు నుంచి విజయవాడ పంపించినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఉషారాణి తెలిపారు. తమ శాఖలోని ఉద్యోగుల సహకారంతోపాటు దాతలు ఇచ్చిన విరాళాలతో వీటిని అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఆహార ప్యాకెట్లతో వెళ్తున్న వాహనానికి ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్వాగతం పలికారు.

# పొదిలిలో వినాయక విగ్రహానికి పూజలు జరిపిన విగ్నేష్ రెడ్డి





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 8**

మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి ఆదివారం నాడు పొదిలిలో వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు పట్టణంలోని ఓబుల శెట్టి వారి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపాన్ని సందర్శించిన విగ్నేష్ రెడ్డి వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగపు నాయకులు షేక్ రసూల్ మహమ్మద్ ఏర్పాటుచేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు షేక్ యాసిన్, ముని శ్రీనివాసులు, ఏ మోహన్ రావు, బండి నాగార్జున, ఎం సందీప్, జి వెంకటేష్, రమేష్, కేఎల్ నారాయణ, ఆదినారాయణ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మానవత వంటి స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర అనివార్యం

**ఎస్.బి.ఐ.మేనేజర్ వి.రామా నాయుడు**



**చీరాల, సెప్టెంబర్ 08,పెన్ పవర్**

సమాజం సేవా భావన లతో, సేవాదృక్పథంతో ఉండా లంటే, మానవతా సంస్థ వంటి స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర అనివార్యమని, ఎస్.బి.ఐ. మేనేజర్ వి.రామానాయుడు అన్నారు.ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ బిల్డింగులో, అంగలకుదుటి నాగ వీరభద్రా చారి అధ్యక్షతన జరిగిన, మా నవతా సేవా సంస్థ సర్వ సభ్య సమావేశానికి,ముఖ్యఅతిథిగా మేనేజర్ రామానాయుడు, వి శిష్ట అతిథులుగా ప్రముఖ సీని యర్ న్యాయవాది బండారు పల్లి హేమంత్ కుమార్,బత్తుల సర్వీస్ ట్రస్ట్ చైర్మన్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షు లు పోలుదాసు రామకృష్ణ, రిటైర్డ్ ఏసిపి కట్టా రాజ్ వినయ్ కుమార్ లు, ప్రత్యేక విశేష విశి ష్ట అతిథిగా జన చైతన్య వేదిక రాష్ట్రఅధ్యక్షులు వల్లంరెడ్డిలక్ష్మ ణ్ రెడ్డి హాజరయ్యారు. ప్రస్తుత సమాజంనడుస్తున్న తీరుతెన్ను లను, సేవా భావాన్ని సమాజం లో జాగృతం చేసేందుకు, స్వ చ్ఛంద సంస్థల అవసరాన్ని వారు వివరించారు. ప్రముఖ కథా రచయిత, మానవత సం స్థ ప్రధాన కార్యదర్శి వడలి రాధాకృష్ణ సభా నిర్వహణలో, అంతర్జాతీయ అక్షరాస్యత ది నోత్సవం, గురుపూజోత్సవ వే డుకలను ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన బత్తుల బ్రహ్మారెడ్డి, కొసనంనాగమాంబ, అంగల కుదుటి నాగ వీరభద్రాచారి లను, అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునగాల దశరథరామయ్య, వి.ఎస్.ఆర్ శర్మ, వూర మస్తాన్ రావు, వెల్లంకి కృష్ణమూర్తి, రవి కుమార్, సేవా సంస్థల ప్రతి ని ధులు,ఆయారంగాల ప్రముఖు లు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల ఎంపిటిసి వెంకటేశ్వర రెడ్డి ఇంటిలో భారీ చోరీ

మరో వ్యక్తి సుబ్బయ్య ఇంటిలో కూడా చోరీ చేసిన దొంగలు -శనివారం అర్ధరాత్రి తర్వాత చోరీకి పాల్పడిన దొంగలు

విలువైన బంగారు వెండి నగలతోపాటు నగదు అపహరణ -ఆదివారం పోలీసులు ఫిర్యాదు చేసిన ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి

నేర స్థలాన్ని పరిశీలించిన గిద్దలూరు సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు - దొంగల వేలిముద్రలు సేకరించిన మార్కాపురం క్లూస్ టీమ్ బృందం









**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**


కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామంలో ఆ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు చెన్నారెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఇంటిలో శనివారం అర్ధరాత్రి తరువాత గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి విలువైన బంగారు వెండి ఆభరణాలతో పాటు నగదులు కూడా అపహరించుకొని వెళ్లిన సంఘటన జరిగింది .నల్లగుంట్ల గ్రామంలో ఎంపీటీసీ నివాసముంటున్న గృహము ప్రధాన ఆర్ఎన్బి రోడ్డుకు మార్జిన్లోనే ఉన్నది .రాత్రి ,పగలు వాహనాల రాక పోకలతో కడప అమరావతి జాతీయ రోడ్డు రద్దీగా ఉంటుంది. అయితే రోజు వలె శనివారం రాత్రి కూడా వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు ఆ ఇంటికి తాళం వేసి వైపున గల కాంపౌండ్ లో గల గదిలో నిద్రించారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం దొంగలు మొదట వెంకటేశ్వర రెడ్డి నిద్రిస్తున్న గదికి బయటవైపు గడియ పెట్టారు.అనంతరం ప్రధాన రోడ్డు మార్జిన్, లో ఉన్న వెంకటేశ్వర్ రెడ్డి నివాస ఇంటికి చేరుకుని వారి వెంట తెచ్చుకున్న పరికరాలతో ప్రధాన తలుపులు తెరిచి లోపలి ప్రవేశించారు. బీరువాను కూడా పరికరాలతో తెరిచి దుస్తులు వస్తువులను కింద పడి వేసి గాలించారు.బీరువాలో గల 12 తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి ఆభరణాలు తో పాటు 15 వేల రూపాయల నగదును అపహరించుకొని వెళ్లినట్లుగా బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం అల్మారాలను కూడా తెరిచి వాటిల్లో వస్తువులను చిందరవందర చేసి గాలించారు. అనంతరం వెంకటేశ్వర ఇంటి పక్కనే ఉన్న సుబ్బయ్య ఇంటికి వెళ్లారు. సుబ్బయ్య కుటుంబ సభ్యులు ఇంటి ముందు నిద్రిస్తుండగా దొంగలు ఇంటి వెనుక వైపుకు వెళ్లి తలుపులు తెరిచి లోపలి ప్రవేశించారు .సూట్ కేసును గాలింపు చేయగా అందులో గల ముక్కు చెవులకు సంబంధించిన బంగారు నగలను తీసుకున్నారు. ఆటకపై ఉన్న ట్రంకు పెట్టెను కిందికి దించే ప్రయత్నంలో అటకపై ఉన్న సిల్వర్ వంట వస్తువులు క్రిందపడంతో శబ్దం వచ్చింది. అయితే ఇంటిలోనికి గతంలో వలె పిల్లి ప్రవేశించింద భావించిన సుబ్బయ్య భార్య పిల్లిని అదిలించేందుకు తలుపులు తట్టి శబ్దం చేసింది .దీనితో దొంగలు ఇంటి వెనుక వైపు తలుపు నుంచి పరారయ్యారు. ట్రంకు పెట్టెలో ఐదు తులాల బంగారు నగలు ఉన్నాయని ,అదృష్టవశాత్తు అవి దొంగల కంటపడకుండా ఉండటంతో అవి తమకు దక్కాయని సుబ్బయ్య దంపతులు తెలిపారు. వెంకటేశ్వర రెడ్డి , సుబ్బయ్య ఆదివారం ఉదయం కొమరోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు పోలీసు ఉన్నతాధికారులకు అధికారులకు సమాచారం అందించి, తమ సిబ్బందితో నల్లగుంట్లకు వెళ్లి చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. అనంతరం గిద్దలూరు సి ఐ రామకోటయ్య తమ సిబ్బందితో వచ్చి పరిశీలించారు. చోరీ జరిగిన విధానాన్ని పరిశీలించిన పోలీసులు దొంగలు పాత నేరస్థులై ఉంటారని భావించారు. మార్కాపురం నుంచి వచ్చిన క్లూస్ టీం బృందం చోరీ జరిగిన ఇళ్లలో దొంగల వేలిముద్రలను సేకరించారు. కడప అమరావతి ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్లోని ఇండ్లలో దొంగతనాలు జరగడం పట్ల నల్లగుంట్ల గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎర్రగుంట్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు ఘన స్వాగతం

వైసిపి కార్యకర్త ఇంటిలో జరిగిన శుభకార్యానికి హాజరైన అన్నా రాంబాబు.

గ్రామం వెలుపల మేళ తాళాలతో బాణసంచా కాల్పులతో అన్న రాంబాబుకు ఘన స్వాగతం పలికిన ఎర్రగుంట గ్రామ ప్రజలు.

ఎర్రగుంట్ల ప్రజల అభిమానానికి పులకించిపోయిన అన్నా రాంబాబు.





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబుకు కొమరోలు మండలం ఎర్రగుంట్ల గ్రామంలో ఆదివారం ఘన స్వాగతం లభించింది .ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లు తన చిన్నారుల తలనీలాల సమర్పణ కార్యక్రమాలను తిరుపతిలో ముగించుకొని ఆదివారం ఎర్రగుంట్ల గ్రామంలోని తన ఇంటిలో శుభకార్యాన్ని( రిసెప్షన్) ఏర్పాటు చేసుకున్నారు. ఆ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబును ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు అన్న రాంబాబు ఆదివారం కొమరోలు వచ్చి జెడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు షేక్ సుభాని ,ఎన్ తిరుపతి రాజు తదితర వైసీపీ నేతలు కార్యకర్తలతో కలిసి ఎర్రగుంట గ్రామానికి వెళ్లారు. ఎర్రగుంట్ల గ్రామంలోని వైసీపీ నేతలు కార్యకర్తలు గ్రామం వెలుపల అన్నా రాంబాబుకు మేళ తాళాలు, బాణసంచా కాల్పులతో ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో సన్మానించి గ్రామంలోనికి ఆహ్వానించారు. దారి పొడవునా ప్రజలు అన్న రాంబాబుకు జేజేలు పలుకుతూ, పూల వర్షం కురిపించారు. ఆ సందర్భంగా ఆయన మేకల వెంకటేశ్వర్లు చిన్నారులను ఆశీర్వదించారు. గ్రామంలో అందరూ శాంతియుత వాతావరణంలో, సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో జీవించాలని గ్రామస్తులను కోరారు. ఆ కార్యక్రమంలో అల్లినగరం ఎంపీటీసీ సభ్యులు జాజం వెంకటరమణ సర్పంచ్ బంగారు రత్నాలు, వైసీపీ నేతలు బంగారు విశ్వరూపం, గోల్కొండ అబ్దుల్ సుభాన్ ,సత్తార్, చాంద్ భాష, చెరుకూరి కృష్ణయ్య తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం

*తీవ్రంగా గాయపడిన అజయ్ కుమార్*





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 8**

ఘటనా స్థలానికి చేరుకుని సమయస్ఫూర్తిగా వ్యవహరించిన వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ప్రథమ చికిత్స అందించి అంబులెన్సులో హాస్పిటల్ కు తరలించిన ఎస్సై బాపట్ల జిల్లా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 216 పై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి వేటపాలెం ఎస్సై ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించారు. జాతీయ రహదారిపై కొత్త రెడ్డిపాలెం జంక్షన్ వద్ద చిన్నగంజాం మండలం అడవి పాలెం గ్రామానికి చెందిన మునగాని అజయ్ కుమార్ బైక్ పై రోడ్డు క్రాస్ చేయడానికి వేచి ఉండగా 16 - 4626 నెంబర్ గల కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు అయినాయి. ఘటన గురించి తెలుసుకున్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు వేగంగా ఘటనా స్థలానికి చేరుకుని సమస్ఫూర్తిగా వ్యవహరించి గాయపడిన వ్యక్తికి ఎడమ కాలు మణికట్టు వద్ద కాలుకి రెండు వైపులా కర్రల సహాయంతో దెబ్బ తగిలిన ప్రదేశం కదలకుండా బ్యాండేజ్ వేసి కట్టు కట్టినారు. తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఎక్కించి హాస్పిటల్ కు తరలించడం జరిగినది. ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తి యొక్క ప్రాణాలను రక్షించేందుకు వేటపాలెం ఎస్సై స్పందించిన తీరు, సమయస్ఫూర్తితో వ్యవహరించి గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించిన విధానాన్ని ప్రజలు అభినందించారు.

# చింతలపల్లిలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు

వినాయక చవితి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహణ.

విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచి సారే రమణమ్మ ,మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయుడు.

చింతలపల్లి పంచాయతీలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమం-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

కొమరోలు మండలం చింతలపల్లి గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ సారే రమణమ్మ, మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో చింతలపల్లి పంచాయతీలోని పలు గ్రామాల మహిళలు, యువతులు భారీగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, ఎంపిటిసి సభ్యులు సారే సుజాత ,సర్పంచి రమణమ్మ, మాజీ సర్పంచ్ జనార్దన్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు .విగ్నేశ్వరుని చల్లని కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆనందోత్సవాలతో, పాడిపంటలతో కళకళలాడుతూ జీవించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి చింతలపల్లి పంచాయతీలోని ప్రజలతో పాటు పొరుగు మండలమైన బేస్తవారిపేట మండలంలోని హనుమాయపల్లె, బార్లకుంట తదితర గ్రామాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకోసం కార్యక్రమం తాత్కాలిక రద్దు

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ప్రతి సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే మీకోసం కార్యక్రమాన్ని ఈనెల తొమ్మిదవ తేదీ సోమవారం నాడు తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ప్రకటించారు. వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది విజయవాడ వెళ్లారని,ఈ నేపథ్యంలో మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, దూర ప్రాంతాల నుంచి ఎవరూ ఒంగోలు రావద్దని కలెక్టర్ సూచించారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటాను

**ప్రభుత్వ ఉద్యోగుల మద్దతు మరువలేనిది..**
**నియోజకవర్గంలో, రాష్ట్రంలోనూ ఎన్డీయే గెలుపు ఉద్యోగులకే అంకితం**
**గత వైసీపీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం..**
**ప్రభుత్వ ఉద్యోగుల సత్తా.. 2024 ఎన్నికల్లో చూపించారు.**
**ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే భాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుందని గత వైసీపీ పాలనలో ప్రభుత్వ లో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం. జరిగిందని ఆ సమస్యల పరిస్కారం కోసం తాము కృషి చేస్తామని మీరు 2024 ఎన్నికల్లో చూపిన ఆదరరణ ఎప్పటికి మర్చి పోలేమని ఎమ్మెల్యే ముత్తు ముల ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం నాడు గిద్దలూరు పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో రాచర్ల, కొమరోలు, గిద్దలూరు మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.మూడు మండలాలకు చెందిన ఉద్యోగులు మేళాతాళాలతో, పూలమాలతో శాలువాలతో ఘణ స్వాగతం పలికారు. ఈ సమావేశంలో చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని అలరించింది. అనంతరం ఆత్మీయ సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రభుత్వ ఉద్యోగులను నట్టేట ముంచారని, ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. విద్యా విలీనం పేరుతో గ్రామాల్లోని చిన్నారులకు విద్యను దూరం చేశారని, కరోనా సమయంలో ఉపాధ్యాయులను ప్రభుత్వ మద్యం షాపుల వద్ద నియమించి వారిని అగౌరవ పరిచారని, వైసీపీ పాలకుల అరాచక పాలనకు విసుగెత్తిన ప్రభుత్వ ఉద్యోగులు సంఘటితంగా పోరాడి 2024 ఎన్నికల్లో వైసీపీ పాలకులను ఇంటికి సాగనంపారని, రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ఎన్డీయే కూటమి విజయంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అని, వారందరికీ మద్దతు మరువలేనిదని ఎన్డీయే కూటమి గెలుపు వారందరికీ అంకితం అన్నారు.. గిద్దలూరు నియోజకవర్గంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గత పాలనలో జరిగిన నష్టాలను అధిగమిస్తామని, విద్యారంగాన్ని ముందంజలో నడిపేందుకు కృషి చేస్తామన్నారు.. సభ అనంతరం ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన అశోక్ రెడ్డి ని ప్రభుత్వ మూడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి , మండల అధ్యక్షులు కటికే యోగానంద్, మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, మండల ఎం.ఈ.ఓ లు ఎన్డీయే కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యయే ఉజ్వల భవిష్యత్తు...
## సామాజికవేత్త మాలకొండ రెడ్డి



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 8**

సమాజంలో నిరుపేదలకి విద్యయే ఉజ్వల భవిష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా కావలి పట్టణంలోని ముసునూరు గిరిజన కాలనీ లోని కొత్త గిరిజన కాలనీలో అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవంను ఆదివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న లోకదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో క్షేత్రస్థాయిలో నిరుపేదలుగా జీవిస్తున్న యానాది గిరిజనుల బిడ్డలు బడిబయట తిరగకుండా పాఠశాలలో విద్యను అభ్యసించాలని కోరినారుబాల్య వివాహాలు నిర్వహించకుండా విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినారు గిరిజన బాలబాలికలకు విద్యను అందించడం సామాజిక బాధ్యత అని కొనియాడారు ముఖ్యంగా గిరిజన తల్లిదండ్రులు విద్యపై అవగాహన పెంచుకొని బిడ్డలను బాల కార్మికులుగా మార్చకుండా గిరిజన గురుకుల పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తును మార్చాల్సిన అవసరం ఉందని కోరినారు . ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీకి చెందిన మహిళలు లక్ష్మీ, పి రత్నకుమారి, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రపంచంలోని ప్రతి ముగ్గురు నిరాక్షరాస్యులలో ఒకరు భారతీయులు

**జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**



**చీరాల, సెప్టెంబర్ 08,పెన్ పవర్**

ప్రపంచంలో 100 కోట్ల మంది నిరాక్షరాస్యులు ఉంటే, అందులో 33 కోట్ల మంది ఒక్క భారతదేశంలోనే ఉన్నారని, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్య క్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఈనెల 8వ తేదీన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సీనియర్ సిటిజన్స్ హాలులో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఎ. నాగ వీరభద్రా చారి అధ్యక్షతన జరిగింది. ము ఖ్యఅతిథిగా హాజరైన వల్లంరె డ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ, ఆం ధ్రప్రదేశ్ భారతదేశంలోనే అతి తక్కువఅక్షరాస్యతగల రాష్ట్రం గా ఉండటం దురదృష్టకరమ న్నారు. 1990 నుండి 1996 దాకా ఆంధ్రప్రదేశ్ లో జరిగిన, సంపూర్ణ అక్షరాస్యత ఉద్య మం ఫలితంగా, సారా వ్యతి రేక ఉద్యమం, పొదుపు ఉద్య మాలు జరిగాయన్నారు. ఆనా టి ఉమ్మడిఆంధ్రప్రదేశ్ 23జిల్లా లలో,లక్షలాదిమంది స్వచ్ఛంద కార్యకర్తలు, ముందుకు వచ్చి, కోట్లాది మంది నిరాక్షరాస్యుల కు చదువు నేర్పారని గుర్తు చే శారు.అలాంటి అక్షర ఉద్య మం, మరోసారి ఆంధ్రప్రదేశ్ లో రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల సహకారంతో, ప్రజల భాగస్వామ్యంతో, అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి, అక్ష రాస్యతలో అట్టడుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ను, అభివృద్ధి చే యాలని కోరారు. కార్యక్రమం లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ఎ.నాగ వీరభద్రాచారి,అత్తలూరి రామా రావు, పోలుదాసు రామకృష్ణ, కొసనం నాగమాంబ, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ తదితరులు ప్రసంగించారు.

## గణేషుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల




**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దంపతులు వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు.ఆదివారం ఉదయం ఒంగోలు నగరంలోని 27వ డివిజన్ జయరాం థియేటర్ వద్దనున్న వినాయుకుని దేవస్థానం నందు సొల్లేటి అల్లూరయ్య ఏర్పాటు చేసిన అన్నదానం,పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.

## వినాయక విగ్రహాల కమిటీ మెంబర్లతో
# సీఐ భీమా నాయక్ సమావేశం

**వినాయక నిమజ్జన సమయంలో అవాంఛనీయ ఘటనలకు జరిగితే సహించం సీఐ భీమా నాయక్.**



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 08**

వినాయక నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని సీఐ భీమా నాయక్ అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణ లోని సీఏ కార్యాలయం వద్ద వినాయక మండపాల కమిటీ సభ్యుల తోటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు . పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని వారు సూచించారు. అదేవిధంగా చిన్నపిల్లలు, వృద్ధులు, నిమజ్జనం జరిగే చెరువు వద్దకి వెళ్లవద్దని సూచించారు. అంతేకాకుండా మద్యం సేవించిన వారు నిమజ్జనంలో పాల్గొంటే అల్లలు సృష్టించాలని ప్రయత్నిస్తే పోలీసు శాఖ నుండి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు మొదలయ్యి నిమజ్జనం కార్యక్రమం రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని, నిమజ్జనం ముగిసే వరకు అందరూ పోలీసులకి సహకరించాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఐ విగ్రహం ఏర్పాటుచేసిన కమిటీ మెంబర్లు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు భద్రతపై సమీక్ష

**గణనాథుని:నిమజ్జన ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా ఏర్పాట్లు - జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**





**పెన్ పవర్ - తిరుపతి,సెప్టెంబరు 08**

తిరుపతి పట్టణం మంగళం రోడ్డులోని వినాయక సాగర్ నిమజ్జనం ప్రాంతాన్ని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆదివారం వినాయక సాగర్ కమిటీ సభ్యులు, మున్సిపల్ శాఖల అధికారులు ఏర్పాట్లపై పరిశీలించి సమీక్షించారు. నేడు మూడవరోజు కావడంతో తిరుపతి నగరం లోని భక్తులు అధిక సంఖ్యలో వినాయక ప్రతిమలతో భారీగా వినాయక సాగర్ కు వచ్చి నిమజ్జనం చేసే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుఅవకుండా ఉండేలా పోలీస్ యంత్రాంగం గట్టి భద్రత ఏర్పాట్లతో బందోబస్తు నిర్వహిస్తుందని అయన అన్నారు. వినాయక సాగర్ చుట్టూ అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అన్ని చర్యలు చేడుతున్నామన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి సరైన సదుపాయాలు ఉండేలా పార్కింగ్ ప్రదేశాలకు వెళ్ళే మార్గాలను చూపే సూచిక బోర్డులను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందికర వాతావరణం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. భద్రతా పరమైన అన్ని ఏర్పాట్లు పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని, అధిక సంఖ్యలో నిమజ్జనం చేయడానికి అందరూ తరలి వస్తారు కాబట్టి ప్రజలందరూ భాద్యతగా నిబంధనలను పాటిస్తూ సంతోషకర వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవంలో అందరు పాల్గొనాలని జిల్లా ఎస్పీ ఎల్ .సుబ్బరాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలిసు అధికారులు వెంకటరావు, వెంకటనారాయణ, రామకృష్ణ ఆచారి ట్రాఫిక్ అలిపిరి సీఐ రామ్ కిషోర్, తదితర మున్సిపల్ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం వారు పాల్గొన్నారు.

## పేరాల శ్రీనివాసం అపార్ట్మెంట్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో వినా యక చవితి ఉత్సవాలు

**చీరాల, సెప్టెంబర్ 08,పెన్ పవర్**

పేరాల హైస్కూల్ రోడ్ లోని శ్రీనివాసం అపార్ట్మెంట్ ఆవరణలో, అపార్ట్మెంట్స్ లో ఉంటున్న వారు, సమిష్టితత్వం తో, స్నేహభావంగా, రెండు రో జులపాటు, వినాయక చవితి ఉత్సవాలను, అత్యంత ఘనం గా నిర్వహించారు. వేద పండి తుల వేద మంత్రోచ్చారణల నడుమ, స్వామివారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్ర మాలు, పలు రకాల సాంస్కృ తిక నిర్వహించి, తమలోని ఐక్యమత్యాన్ని చాటిచెప్పారు. వేలం పాటలో వినాయకుని లడ్డూను, 408 ప్లాట్ ఓనర్ వంగవల్లు బాల భాస్కరాచారి కైవసం చేసుకున్నారు.



# ఘనంగా వినాయక చవితి వేడుకలు

## 3 రోజులు పూజలు నిర్వహించిన భక్తులు -ఘనంగాగ్రామోత్సవం

## ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం -ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన కార్యక్రమం


## -కంభం చెరువు లో నిమజ్జన ఏర్పాట్లు సిఐ రామ కోటయ్య ఎస్ఐ నరసింహారావు











**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 8:**
వినాయక చవితి వేడుకలను ప్రజలు వాడవాడలా ఏర్పాటు చేసుకొని ఘనంగా జరుపుకున్నారు .ఆదివారం వినాయకుని గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జన కార్యక్రమానికి బయలుదేరారు. ఈసారి కంభం చెరువులో పుష్కలంగా నీరు ఉండడంతో వినాయకుల ఏర్పాటు ప్రత్యేకతను సంతరించుకుంది. ఆయా వీధులలో కమిటీలు విగ్రహాల ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఆయా విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు అనంతరం నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు . గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి కమిటీ ఆయా విగ్రహాలను నిమజ్జనానికి ఏర్పాట్లను చేయడం జరిగింది.



మూడు రోజుల అనంతరం ఈ ప్రాంతంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో ముగియడం జరిగింది . ఆయా విగ్రహాల వద్ద లడ్డు వేలం పాటల నిర్వహించుకున్నారు. అక్కడక్కడ పోలీసులు గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్శి డిఎస్పీ ఆధ్వర్యంలోగిద్దలూరు సీఐ రామకోటయ్య ఎస్సై నరసింహారావు పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసి జాగ్రత్తలు తీసుకున్నారు .అన్ని మసీదుల వద్ద భారీ పోలీసు బందోబస్తు నిర్వహించడం జరిగింది. నిమజ్జనం తిలకించేందుకు చెరువు కట్టపైకి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లారు.

## నేడు సత్రం బజార్ బాల గణపతి యూత్ అన్న వితరణ కార్యక్రమం



**పెన్ పవర్ పాముూరు సెప్టెంబర్ 08**
పట్టణంలోని నేడు సత్రం బజార్ బాల గణపతి యూత్ వినాయక మండపం నందు సోమవారం మూడవరోజు సందర్భంగా బజార్ బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్రం బజార్ బాల గణపతి యూత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ప్రపంచ ఫిజియోథెర్పితే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ తాడివలస దేవరాజ్



**చీరాల,పెన్ పవర్ సెప్టెంబర్ 8**
ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా చీరాల విటల్ నగర్ లోని చైతన్య మనోవికాస కేంద్రం నందు డైరెక్టర్ వెంకన్న బాబు అధ్యక్షతన శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజుకు మరియు ఫిజియోథెరపిస్ట్ మరియు ప్రిన్సిపల్ మాధురికి సన్మాన కార్యక్రమం నిర్వహించి, ఫిజియోథెరపీ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు , మరియు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వారు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వరద బాధితులకు పొదిలి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 8**
విజయవాడలోని తుఫాన్ బాధితుల కు పొదిలి తాలూకా ఓల్డ్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తన వంతు సాయం అందించింది ఆ సంఘానికి చెందిన సభ్యులు ఆదివారం నాడు విజయవాడలోని ముంపు ప్రాంతాలైన సింగ్ నగర్, వాంబే కాలనీ లను సందర్శించి, అక్కడి వరద బాధితులకు దుప్పట్లు, చీరలు పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ ఓల్డ్ అసోసియేషన్ నాయకులు రావూరి శ్రీకాంత్, రాయల్, జి శ్రీనివాసులు, వి మల్లికార్జున రావు, ఈదుముడి కృష్ణ, సిహెచ్ శ్రీను, వై బాల ప్రసాద్, బి వెంకటేశ్వర్లు, వి శ్రీను, రావూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విశేషంగా ఆకర్షించిన బాల గణేష్ యూత్ చిన్నారులు

**చీరాల, సెప్టెంబర్ 08,పెన్ పవర్**
పేరాల అన్నదాత వారి వీధి బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో, చిన్నారులు సముద్రం లో నిమజ్జనానికి, సమిష్టిగా గణేషుని తరలిస్తున్న తీరు, చూపరులకు ముచ్చట గొలిపే లా ఉంది. చిన్ని చిన్ని వినాయ కుళ్లు ఏకమై, సమిష్టిగా నిమజ్జ నానికి తరలివెళ్తున్నారా? అన్న ట్లుగా, విశేషంగా ఆకర్షించింది. విఘ్నేశ్వరునికి తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంత రం భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి ఆ చిన్నారులు తరలి వెళ్లారు. అలా అని చెప్పి చిన్నారులే కాదు.., ఎటువంటి ఇబ్బంది లేకుండా, సముద్రంలో వినా యకుని విగ్రహాన్ని, నిమజ్జనం చేసేంతవరకు, వారి తల్లిదం డ్రులు కూడా వారి వెంటే ఉం డి,పర్యవేక్షిస్తూ చిన్నారులను ప్రోత్సహించారు.



## డ్రైనేజ్ కాలువలపై నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 8**
కనిగిరి మున్సిపాలిటీలో డ్రైనేజ్ కాలువలపై అక్రమ నిర్మాణలు చేబడితే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చెప్పులు బజార్, ఓవి రోడ్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. డ్రైనేజ్ కాలువల్లో ఉన్న చెత్తాచెదారం, పూడికను మున్సిపల్ కార్మికులచే తొలగింప చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో సైడ్ కాలువలుపై అక్రమ నిర్మాణాలు చేపడితే నిర్మాణం చేపట్టిన



యజమానికి ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డ్రైనేజ్ కాలువల్లో ఉన్నటువంటి పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటరీ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, రత్తయ్య, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు వరద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం

### జనచైతన్యవేదిక రాష్ట్రఅధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి




**చీరాల, సెప్టెంబర్ 08,పెన్ పవర్**
గత ఎనిమిది రోజులు గా, బుడమేరు వరద బాధితు లకు, రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, రాష్ట్ర ప్రభుత్వ అ ధికార యంత్రాంగం, అహర్ని శలు కృషి చేస్తూ, సహాయ, స హకారాలను అందించడంలో, విజయవంతమైందని, జన చై తన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ వైకాపా, బురద జల్లే రాజకీయాలు మా నుకుని, సహాయక చర్యల కార్యక్రమాలలో, పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వరద బాధితు ల సహాయార్థం,ఆధునిక టెక్నాలజీ అయిన డ్రోన్లు, హెలికాప్ట ర్లు, ఫైర్ ఇంజన్లు, జెసిబి లు , ట్రాక్టర్లను ఉపయోగించి, యు ద్ధ ప్రాతిపదికన బాధితుల కు టుంబాలకు, రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందన్నా రు. సినీ రంగ ప్రముఖులు, వ్యాపార వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ బృందాలు, మానవత దృక్పథంతో, దాతృ త్వాన్ని చాటుకున్నారన్నారు. భారత ఆర్మీ ,ఎన్ డి ఆర్ ఎఫ్ , ఎస్ డి ఆర్ ఎఫ్, గజ ఈత గాళ్ళ సేవలు మరువలేమని అన్నారు. అతి స్వల్ప కాలం లోనే, బుడమేరు గండ్లన్నిం టిని పూడ్చి,వరదనివారణకు తోడ్ప డ్డారన్నారు. గత వైకాపా ప్రభు త్వం అధికారంలోకి రాగానే, 2020 సెప్టెంబర్ 8న,198సాగు నీటి పనులను రద్దు చేసింద న్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా, ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం కూడా, హైడ్రా లాంటి సం స్థను ఏర్పాటుచేసి, రాష్ట్రంలో ని 26 జిల్లాలలో నీటి ప్రవాహా నికి అడ్డంగా ఉన్న, ఆక్రమణ లను తొలగించాలని కోరారు. బుడమేరు వరదలలో తల్లిదం డ్రులను కోల్పోయిన, విద్యార్థు లను దత్తత తీసుకుని, వారి విద్యను కొనసాగించే బాధ్యత ను, జన చైతన్య వేదిక తీసు కుంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో మానవత సంస్థ అధ్యక్షులు ఎ.నాగ వీరభద్రా చారి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి, రిటైర్డ్ ఏసిపి కట్టా రాజ్ వినయ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన మద్యం సీజ్




**వేటపాలెం,పెన్ పవర్ ,సెప్టెంబర్ 8**
వేటపాలెం మండలం నాయినపల్లిలో అక్రమంగా మద్యం నిల్వచేసి అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్సై వెంకటేశ్వర్లు ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు.పక్కాగా అందిన సమాచారంతో ఆయన తన సిబ్బందితో కలిసి అతని నివాసం పై దాడి చేయగా పది మద్యం సీసాలు దొరికాయి.వాటిని స్వాధీన పరుచుకొని ముద్దాయి మీద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండల పరిధిలో ఎవరు బెల్టు దుకాణాలు నడపరాదని, నిరంతరం దాడులు చేస్తామని చెప్పారు.

## రోటరీ ఆధ్వర్యంలో 1200 మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ

**చీరాల, సెప్టెంబర్ 08,పెన్ పవర్**
వినాయక చవితి సందర్భంగా, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రిజిస్ట్రార్ ఆఫీసు ప్రక్కన, పర్యావరణ పరిరక్షణ కై, శనివారం 1200 "మట్టి వినాయక ప్రతిమలను" ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్.బాల వెంకటేశ్వరరావు, నక్కల సురే ష్, పోలుదాసు రామకృష్ణ, బి. హేమంత్ కుమార్, వలివేటి మురళీకృష్ణ, డి.వి.సురేష్, చీరాల కృష్ణమూర్తి, పూర్ణచం ద్రరావు, ప్రతాప్, జగన్మోహన రావు, హేమంత్, రఘుకుమా ర్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# జగన్ తలకిందులుగా తపస్సు చేసిన అబద్ధాల్ని నిజం చేయలేడు

## విజయవాడలో వరద సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 08**

విజయవాడ వరదలకు కారణాలు, ముంపు బాధితులకు అందుతున్న సాయంపై వైకాపా అధ్యక్షుడు జగన్ తలకిందులుగా తపస్సుచేసిన అబద్ధాల్ని నిజం చేయలేడన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఇవాళ ముఖ్యమంత్రి సహా రాష్ట్రం మొత్తం తమ ఇంట్లోనే ఆపద వచ్చినట్లు ఆందోళనకు గురై విజయవాడ ప్రజలకు చేస్తుంటే జగన్ మాత్రం మానవత్వం మరిచి కుటిల రాజకీయాలు చేస్తున్నాడన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 45వ డివిజన్‌లో వరద సహాయ చర్యలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి దగ్గరుండి పర్యవేక్షిస్తు న్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన పలు ప్రాంతాల్లో వరద తగ్గడంతో సహాయ చర్యలు మరింత ముమ్మరం చేశామన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి స్థానిక సితార కూడలి, జోజీనగర్, కబేళా సెంటర్, తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అందించా ల్సిన సాయం, అవసరాలపై సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు ఆహారం, తాగునీరు, పాలు, బిస్కెట్లు, కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరకులు, వైద్య సేవలు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారన్నారు ప్రత్తిపాటి. ముంపు బాధితులతో నేరుగా మాట్లాడి అందుతున్న సాయం, దానిపై వారి సంతృప్త స్థాయిని కూడా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. అనారోగ్య బాధితులకు వైద్య సేవలు అందించడంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, సున్నం పిచికారీ చేపట్టినట్లు కూడా తెలిపారు ప్రత్తిపాటి. 45వ డివిజన్‌లో పరిస్థితిని పరిశీలించేందుకు వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడికి అక్కడ అందుతున్న సహాయ చర్యలను వివరించారు. బాధితులకు బియ్యం, నిత్యావసర సరకుల పంపిణీ సజావుగా సాగాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. వరద మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో బాధ్యులైన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద ముంపులో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

సీఎం చంద్రబాబు వరద వచ్చిన నాటి నుంచి ఇంటికి కూడా వెళ్లకుండా క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని, ఏడు పదుల వయస్సులోనూ యువకుడిలా ఆయన చూపిస్తున్న వేగమే తమందరికీ స్ఫూర్తినిస్తోందన్నారు. ఒకరకంగా పదిమందికి మంచిచేయాలనే సంకల్పంతో పాటు చంద్రబాబు ప్రేరణతోనే నాయకులంతా ప్రజలకు అండగా నిలుస్తున్నారని, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సహాయక చర్యల్లో పాల్గొంటూ మేమున్నాం అనే భరోసా ప్రజలకు కల్పిస్తున్నారని తెలిపారు. విజయవాడ ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పకుండా న్యాయం చేస్తారని స్పష్టం చేశారు.

## ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్





**పెన్ పవర్ - తొట్టంబేడు, సెప్టెంబరు 08**

పట్టణ శివారులోని తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ కొత్త కండిగ గ్రామంలో చిర్ర మస్తానయ్య ,శైలజ నూతనంగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ఏర్పాటు చేశారు. దీని ప్రారంభోత్సవానికి ఆదివారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు మంచి సర్కిల్లో బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. నూతనంగా ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ వినియోగదారులతో నూతన పెట్రోలు బంకు కళకళలాడుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు టిడిపి మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పేట బాలాజీ రెడ్డి, బిజెపి నేతలు జి వి,అమర్నాథ్, సమీప ప్రాంత రైతులు, వినియోగదారులు, తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి భూములు కౌలుకు బహిరంగ వేలం




**పలమనేరు సెప్టెంబరు 08, (పెన్ పవర్):**

పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి భూములను మూడు సంవత్సరాలు కౌలుకు ఈనెల 12వతేదీ గురువారం దేవాలయ ఆవరణలో వేలం వేయనున్నట్లు కార్యనిర్వహణాధికారి కమలాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సుమారు 11ఎకరాల 09 సెంట్లను వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈవేలం పాటలో పాల్గొనదలచిన వ్యక్తులు ముందుగా వెయ్యి రూపాయల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని,పాట ముగిసిన వెంటనే పాటదారుడు పాట మొత్తమును చెల్లించి రసీదు పొందాలని ఆయన అన్నారు.

# విజయవాడ వరద బాధితులను పరామర్శించిన కనపర్తి మనోజ్ కుమార్






**పొన్నలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ఇటీవల కురిసిన భారీ కుండపోత వర్షానికి విజయవాడ పరిసర లోతట్టు ప్రాంతాలు మొత్తం నీటిమయం అయ్యి ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు, ఉమ్మడి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలందరికీ అన్ని రకాలుగా అండగా తోడుగా ఉంటూ సహాయ సహకారాలు అన్ని విధాలుగా ఎప్పటికప్పుడు అందిస్తుంది, అందులో భాగంగా పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు ఈరోజు విజయవాడ వరద బాధితులు వద్దకు వెళ్లి పరామర్శించి ఆహారం అందించడం జరిగింది, అదేవిధంగా కనిగిరి నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొలపర్తి శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ అండగా ఉంటుంది అని మరొక్కసారి జనసైనికులు నిరూపించారు. అతి తొందరలో జనసేన పార్టీకి విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం కొండపి నియోజకవర్గం నుండి కొంత విరాళం కూడా ఇవ్వడం జరుగుతుంది. విజయవాడ వరద బాధితులను పరామర్శించిన వారిలో కాసుల శ్రీకాంత్, అత్యాల సురేష్ బాబు, పంబా వీరబ్రహ్మయ్య, చిట్ట తిరుమల, లక్ష్మణ్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు మాజీమంత్రి శిద్దా విరాళం

## ముఖ్యమంత్రికి చెక్కు అందచేసిన మాజీమంత్రి శిద్దా


**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 8**

విజయవాడ వరద భాదితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు రూ.50 లక్షలు విరాళం అందించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా హనుమంతరావు,శిద్దా సూర్య ప్రకాశరావు.ఈ మేరకు ఆదివారం సాయంత్రం విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ తో కలసి రూ 50 లక్షల విరాళం చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అందచేశారు.ఈ సందర్భంగా విజయవాడ వరద భాదితులకు అండగా సిఎం సహాయ నిధికి రూ 50 లక్షల విరాళం అందచేసిన శిద్దా రాఘవరావు,శిద్దా హనుమంతరావు,శిద్దా సూర్య ప్రకాశరావు లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 08**

వినాయకచవితి పండగను పురస్కరించుకుని ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం వారు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఏ మంచి కార్యక్రమం మేదలు పెట్టాలన్న ముందుగా గణనాధుని పూజ తొటే ప్రారంభ మౌతుందని ఆదిదేవుడితో పాటు వ్యక్తిత్వవికాస గురువు కూడా వినాయకుడే నని పేర్కొన్నారు.

## బ్రహ్మాండ నాయకుడికి అరుదైన పూజ



**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

వినాయక చవితి పురస్కరించుకొని కండ్లగుంట గ్రామం అంబేద్కర్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వినాయక మండపాన్ని అందంగా అలంకరించి గణేశుడికి అంగరంగ వైభవంగా విశిష్ట పూజలు అందించారు.వినాయకుని మండపం దగ్గర జరిగిన భజన కార్యక్రమం భక్తులందరినీ ఆకట్టుకుంది భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజలో పాల్గొన్నారు.ఉభయ దాతలు పొంగళ్ళు, పులిహోరాలు,లడ్డులు, ఉండ్రాళ్లతో వినాయకుడికి అరుదైన పూజలు అందించారు. అనంతరం భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ఫ్రెండ్స్ భక్తులు,పెద్దలు పాల్గొన్నారు.

## గణేష్ గల్లీ ఖా వినాయక




**పెద్దదోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 8**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రెండో రోజున గణేష్ నగర్ లో అర్చకులు కొండవీటి లక్ష్మీ నరసింహ సాయి ఆధ్వర్యంలో ఉభయ దాతలతో కేతి రామాంజనేయులు వెచ్చ ప్రసాదు చీదెళ్ల వెంకటసుబ్బయ్య పరుచూరి ప్రసాదు దంపతులతో సిద్ధి వినాయక కళ్యాణ మహోత్సవం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం కోలాటాలు మహిళలతో నిర్వహించడం జరిగినది భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. చెన్నారెడ్డి.కె.వి నాయుడు వరఫ్ చిన్న పండు యక్కంటి శ్రీకాంత్ రెడ్డి.నవీన్ రవిశంకర్ ఫన్నీ మాధవ్ లక్ష్మణ్ మరియు సాఫ్ట్వేర్ ఉద్యోగులు రాయల్ గణేష్ యూత్ సభ్యులు మహిళలు బత్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 08**

పట్టణములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర ఉన్నటువంటి అంబేద్కర్ గ్రంథాలయం నందు ఆదివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పలు అంశాలు పైన వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ గోవిందయ్య,అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాలగురయ్య , ప్రముఖ న్యాయవాది బాల నారాయణ గారు, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు బాలభాదర్ల, రమణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొండ చిన్నయ్య, రోశయ్య, ఆదినారాయణ, మెడ బలిమి బ్రహ్మయ్య, కోటపాటి మాలకొండయ్య, కోలనీడి బాలు, వీరమాసు రాజశేఖర్, టి లక్ష్మీనారాయణ, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భోజనం నాన్యత పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

వరద ప్రభావిత ప్రజలకు పంపించే భోజన విషయంలో నాణ్యత అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. విజయవాడ వరద ప్రాంతాలకు పంపించడం కోసం ఆహారాన్ని తయారు చేస్తున్న ఏ-1 కన్వెన్షన్ హాలు,ఆర్యభవన్ లను ఆదివారం ఆమె సందర్శించారు.ఆహారం తయారు చేస్తున్న ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆహార పదార్థాలను కలెక్టర్ ప్రత్యేకంగా రుచి చూచి వాటి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం కూడా జిల్లా నుంచి 1,30,000 ఆహార ప్యాకెట్లను పంపించేలా చర్యలు తీసుకున్నట్లు ఆహార పంపిణీ పర్యవేక్షణ బాధ్యులైన పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ కలెక్టరుకు వివరించారు.ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజనం కోసం పులిహోర, వెజిటబుల్ బిర్యాని ప్యాకెట్లను, తాగునీటి బాటిళ్ళను పంపుతున్నట్టు చెప్పారు.కలెక్టర్ వెంట డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి వసుంధర, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.


# మానవత్వం చాటుకున్న శ్రీ హర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్

**గోరంట్ల రవి కుమార్ ను అభినందించిన**

**సీఎం నారా చంద్రబాబు నాయుడు**

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 8**

వాయుగుండం ప్రభావంతో విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి.వరద నీరు పోటెత్తడంతో విజయవాడలోని పలు ప్రాంతాల్లో సాయం కోసం ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు.ఈ నేపథ్యంలో వరద బాధితులకు సాయం అందించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఒంగోలులోని శ్రీ హర్షిని విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ స్పందించారు.ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గోరంట్ల రవికుమార్ కలిశారు.వరద బాధితుల సహాయార్థం శ్రీ హర్షిని విద్యాసంస్థల తరపున 10 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించారు.వరద బాధితులకి సాయం అందించేందుకు ముందుకు వచ్చిన గోరంట్ల రవికుమార్ ను సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అభినందించారు.



# శభాష్ కందుకూరు పోలీస్

**24 గంటల్లో దొంగలు పట్టుకున్న కందుకూరు పోలీసులు**

**రూ. 56,28,440 ల 760 గ్రా బంగారం**

**మొత్తం రూ 3.12 లక్షలు వీటిలో కందుకూరు**

**సంబంధించి రూ. 1,20,000/- రికవరీ**





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 8**

ఈ మధ్యకాలంలో ఎప్పుడు లేని విధంగా కందుకూరు పోలీసులు 24 గంటల లోపు భారీ దొంగతనాన్ని ఛేదించారు. కందుకూరు ప్రజలు పోలీసులను అభినందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం అర్ధరాత్రి కందుకూరు పెద్ద బజారునందు ఉన్న గాయత్రి జ్యువెలర్స్ లో భారీ దొంగతనం జరిగింది. సుమారు 760 గ్రాముల రూ. 56,28,440 బంగారం, పక్కన ఉన్న కిరాణా షాపుల్లో 25 వేల రూపాయల నగదు దొంగిలించబడింది. వివరాలు తెలుసుకున్న కందుకూరు డిఎస్పి ఏ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వరరావు, రూరల్ ఎస్సై మహేంద్ర నాయక్ తమ సిబ్బందితో కలిసి దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, నెల్లూరు నుంచి క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీమును రప్పించి, సిసి ఫుటేజ్ ఆధారంగా 24 గంటల లోపే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగలు విజయవాడలో దొంగతనం చేసిన సొమ్మును అమ్మే ప్రయత్నంలో కందుకూరు పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. దొంగలు ఇద్దరు నెల్లూరు జిల్లా సీతారాంపురం బెస్త కులానికి చెందిన మిరపల్లి బాల నారాయణ సోదరులు ఈ దొంగతనానికి పాల్పడ్డారు.ఈ దొంగతనం జరిగినవిషయాన్ని తెలుసుకుని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి బాధితులను పరామర్శించి బాధితులకు సత్వరమే న్యాయమందించాలని పోలీసులను ఆదేశించారు. కందుకూరు పోలీసులు ఈ కేసుని ఛాలెంజ్ గా తీసుకొని



24 గంటల్లోపే కేసును చేదించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ బంగారు వ్యాపారులు మిగిలిన వ్యాపారులందరూ మంచి నాణ్యత కలిగిన సీసీ కెమెరాలను ఏర్పరుచుకోవాలని, వస్తువుల భద్రత విషయంలో ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 24 గంటల్లో కేసును చేదించిన సీఐ కే వెంకటేశ్వర రావును, ఎస్సై మహేంద్ర నాయక్ ను,కానిస్టేబుల్ రవితేజను, మిగిలిన సిబ్బందిని అభినందించి నగదు రివార్డుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. కందుకూరు పట్టణ ప్రజలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు, కందుకూరు పోలీసులకు అభినందనలు తెలుపుతున్నారు.

# వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే నేటి బెజవాడ ప్రస్తుత పరిస్థితులు... మంత్రి సంధ్యారాణి

**విజయవాడ చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో విపత్తు సంభవించింది**

**ప్రజల రక్షణకు సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు... 7 రోజులుగా బస్సులోనే బస**

**ఇంత విపత్తులోనూ ముఖం చూపించి, బెంగుళూరు పారిపోయన జగన్**

**ఎల్లుండి నుంచి 3 రోజులపాటు వరద ముంపు ప్రాంతాల్లో సర్వే**

**ఇప్పటికే విజయవాడ నగర 32 వార్డుల్లో త్రాగేనీరు, మంచినీరు, భోజనాలు, పాలు, పండ్లు, నిత్యవసర సరుకులు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశాం**



**పార్వతీపురం పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ లో సీఎం చంద్రబాబు రోజూ సమీక్ష నిర్వహిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేస్తున్నారు అని, విజయవాడ చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో విపత్తు సంభవించింది. దార్శనికత, ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధ కలిగిన నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో ఇప్పుడు విజయవాడలో చూస్తున్నాం అని, ప్రజల రక్షణ కోసం సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బుడమేరుకు గండ్లు ఏర్పడ్డాయి. భారీ వర్షాలు, వరద ధాటికి 32 వార్డులలో 149 సచివాలయాలు నీట మునిగాయి అని, ఈ పరిస్థితుల నేపథ్యంలో సీఎం చంద్రబాబు కలెక్టరేట్ నే క్యాంప్ ఆఫీస్ గా, బస్సునే తన నివాసంగా మార్చుకుని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు అని, ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు అని, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం మరింత అప్రమత్తమైంది. 32 వార్డు సచివాలయాల్లో 184 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశాం అని, ఆరు రకాల మందులతో కూడిన లక్షకు పైగా మెడికల్ కిట్లను ఇప్పటికే పంపిణీ చేశాం అని, రేపటి నుంచి మూడు రోజులపాటు డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తాం. ప్రతి సచివాలయంలో 10 జట్లుతో సిబ్బంది పని చేస్తారు. వీరికి శిక్షణ కూడా ఇస్తాం అని, మెడికల్ క్యాంపుల్లో 71 రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అత్యవసర వైద్య సాయం అందించేందుకు వెయ్యి మంది ఆరోగ్య సిబ్బంది పని చేస్తున్నారు అని, డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తారు. నష్టనివారణ చర్యలు చేపడుతున్నాము. త్వరితగతిన వరద నివారణ చర్యలు కూడా చేపడుతున్నాం అని, వ్యాధులు సంక్రమించకుండా ఉండేందుకు ఫాగింగ్ స్ప్రే చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతీ శాఖ పనితీరుపై రోజూ సమీక్ష నిర్వహించారు అని, కొందరు బాధ్యతారాహిత్యంగా బుద్ధిలేని విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల నిర్లక్ష్యం కారణంగా నేడు ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రజా సంక్షేమాన్ని వాళ్ళు పూర్తిగా విస్మరించారు అని, బుడమేరకు సంబంధించి ఎటువంటి నిర్వహణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈరోజు ముంపు తలెత్తింది అని, ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. 5 సం. ల తరువాత విమానం వదిలి నేలపైకి వచ్చి, నీటిలో 20 నిమిషాలు నడిచి, కపట ప్రేమ చూపుతూ అవాకులు చెవాకులు పేలి, బెంగుళూరు పారిపోయన జగన్ కు భాధ్యత ఉందా...?. జగన్ కు పాస్ పోర్ట్ తీసుకుని లండన్ వెళ్లాలన్న దృష్టి తప్ప ప్రజలను పట్టించుకుందామని ధ్యాస ఉందా...? అని, ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ధి ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు. మునిగిపోయిన ఇళ్లనే కాదు మునిగిపోయిన జీవితాలను కూడా బాగు చేయాలని ఆలోచిస్తున్నారు అని, దెబ్బతిన్న వ్యాపారాలను నిలబెట్టాలన్న ఉద్దేశంతో వారికి బ్యాంకుల ద్వారా లోన్లు మంజూరు చేసే అంశంపై ఆలోచిస్తున్నాం అని, బుడమేరుపై కేంద్రం కూడా దృష్టి సారించి ఆర్మీ ని పంపింది. యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు జరుగుతున్నాయి అని, మంత్రులు, అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ జరుగుతోంది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అందరూ సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉంది అని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

# అల్పపీడన ప్రభావంతో ఏపీకి మరో నాలుగు రోజులు... భారీ వర్షాలు

**విశాఖపట్నం, పెన్ పవర్ సెప్టెంబర్ 8**



మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ ఒడిశా, పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాల్లో సోమవారం నాటికి వాయుగుండంగా మారనుంది. ఆ తర్వాత మూడు రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్, ఉత్తర ఛత్తీస్ గఢ్ మీదుగా ప్రయాణించే అవకాశముంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు, ఆది, సోమవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. ఇటు ఏలూరు, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆదివారం ఏలూరు, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కృష్ణా జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు.. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. విజయవాడ నగరంలో మరోసారి భారీవర్షం కురిసింది. సహాయ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. జక్కంపూడి కాలనీ, అంబాపురం వెళ్లే రూట్లో ఇంకా నీళ్లున్నాయి. కృష్ణా జిల్లాలో విస్తారంగా వానలు పడుతున్నాయి.


# కొయ్యూరులో “ టిటిడి” ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు



**కొయ్యూరు పెన్ పవర్ సెప్టెంబర్ 8:**

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సాంస్కృతిక భజన కార్యక్రమాలలో భాగంగా కొయ్యూరు మండలంలో వారం రోజులపాటు భజన ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచారకర్త డి పద్మరాజు, టిటిడి పురాణ పండితులు చల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో వారం రోజులపాటు భగవద్గీత రామాయణ ప్రవచనాలతో పాటు స్థానిక భక్తులతో భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా సనాతన ధర్మాలకు ఊపిరి పోసేందుకు, గిరిజనులలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎం మాకవరం రాజేంద్రపాలెం కాకరపాడు భజన బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు రెండు పశువులు మృతి






**పాచిపెంట పెన్ పవర్ సెప్టెంబర్ 8**

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సతాభి పంచాయతీ మర్రిపాడు గ్రామంలో రెండు పశువులు మృతి చెందాయి. దీనితో పాడి రైతులు కన్నీరు మున్నీరు అయ్యారు. తమ జీవనాధారమైన పాడి పశువులు మృతీ చెందడంతో తమకు జీవనాధారం లేకుండా పోయిందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని స్తానిక విలేకరులకు పాడి రైతులు తెలిపారు. ఎంతో ప్రేమగా పెంచుకున్న పాడి పశువులు మృతి చెందడంతో గ్రామస్తులు పెద్ద గొయ్యి తవ్వి అందులో పశువులను ఖననం చేశారు.

# ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడే ఈ తప్పులు చేయకండి...

## లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి.

తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది.

జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు.


జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు.

అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది.

తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి. తడి జుట్టు మీద ఎప్పుడూ స్ట్రెయిట్‌నర్‌ని ఉపయోగించవద్దు మీ జుట్టు ఇంకా తడిగా లేదా సెమీ ఎండిపోయినప్పుడు మీరు స్ట్రెయిట్‌నెర్‌లు మరియు కర్లర్‌లను ఎప్పుడూ ఉపయోగించకూడదు. మీరు హడావిడిగా ఉండవచ్చు కానీ పూర్తిగా ఆరిపోకముందే మీ జుట్టును స్టైలింగ్ చేయడం ద్వారా, మీరు నిజంగా మీ జుట్టును డ్యామేజ్ అయిన, డల్ లుక్ తో కనబడుతుంది.

# గోరింటాకు ఎందుకంటే..

## మహిళలు గోరింటాకు ధరించాలని చెబుతారు ఎందుకు?




మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడింది. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి.

ఆషాఢ మాసంలో వాతావరణ ప్రభావం వల్ల అనేక సూక్ష్మ క్రిములు వ్యాపిస్తూ ఉంటాయి. వానల రాకతో గాలిలో, నీటిలో వీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తేమలో ఉండే సూక్ష్మ క్రిముల ప్రభావం చేతులు ద్వారా, పాదాల ద్వారా చర్మ రంధ్రాలగుండా శరీరంలో ప్రవేశించకుండా గోరింటాకు కవచంగా పనిచేస్తుంది. అంతేకాదు, గోరింటాకు ఒత్తిడిని, వేడిని తగ్గిస్తుంది. స్త్రీ అరచేతి మధ్యలో గర్భాశయా నికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి. గోరింటాకు ఆ నాడుల్లో ఏర్పడే అతి ఉష్ణాన్ని లాగేస్తుందని, తద్వారా గర్భాశయ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నది ఆయుర్వేదం.

# పెట్టుబడుల్లో పెరిగిన మహిళల భాగస్వామ్యం..

## వారు ఎక్కువగా ఇన్వెస్ట్ చేసేది దేనిమీదంటే..?



గతంలో సమాజం ద్వారా అణచివేతకు గురైన మహిళలు.. ప్రస్తుతం పురుషులకు ధీటుగా ఎదుగుతున్నారు. అన్ని రంగాల్లోనూ మగవారిని వెనక్కి నెట్టి ఔరా అనిపిస్తున్నారు. పెట్టుబడుల్లోనూ హవా చాటుతున్నారు. మహిళల ఇన్వెస్ట్‌మెంట్ అనగానే బంగారంపై అని అనుకుంటే పొరపాటే అవుతుంది. తాజా సర్వే నివేదికలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. స్వర్ణం కనీసం టాప్ రెండు స్థానాల్లోనూ లేకపోవడం ఆశ్చర్యపడాల్సిన విషయమే. పడిపోయిన బంగారం స్థానం: రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ అనరాక్ ఒక సర్వే నిర్వహించింది. మొత్తం 5 వేల 5 వందల మంది ఇందులో పాల్గొనగా.. వారిలో 50 శాతం మహిళలే. పెట్టుబడుల విషయమై వారిని ప్రశ్నించగా.. 65 శాతం మంది రియల్ ఎస్టేట్‌లో, 20 శాతం స్టాక్స్ లో ఇన్వెస్ట్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు వెల్లడైంది. బంగారంపై ఆసక్తి చూపే వారు కేవలం 8 శాతం మాత్రమే ఉన్నట్లు తెలిసింది. మిగిలిన 7 శాతం మంది ఫిక్స్‌డ్ డిపాజిట్ల వైపు మొగ్గుచూపిస్తున్నట్లు సర్వే పేర్కొంది.

దాదాపు అరకోటిపైనే ఆసక్తి: రూ.45 లక్షలకు పైగా ఉన్న ఇళ్లపై 83 శాతం మంది మహిళలు ఆసక్తి చూపిస్తున్నట్లు మరో పరిశోధనలో తేలిందని అనరాక్ వెల్లడించింది. రూ.45–90 లక్షల శ్రేణిని 36 శాతం మంది మహిళలు 'స్వీట్ స్పాట్'గా చూస్తున్నారని, 27 శాతం రూ.90 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఉన్న ప్రీమియం గృహాలను ఇష్టపడతున్నారంది. అయితే దాదాపు 20 శాతం మంది రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన లగ్జరీ గృహాల వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపింది. రూ.45 లక్షల లోపున్న సరసమైన గృహాలకు మాత్రం తక్కువ ప్రాధాన్యత ఉన్నట్లు స్పష్టం చేసింది. స్పష్టమైన



అవగాహనతో.. దశాబ్ద కాలంగా రియల్ ఎస్టేట్ సెగ్మెంట్ లో మహిళలు ఎదిగారని అనరాక్ గ్రూప్ వైస్ ఛైర్మన్ సంతోష్ కుమార్ తెలిపారు. పట్టణ ముఖ్య కేంద్రాల్లో నివాసాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడించారు.

భారీ గృహాలు, నిర్దిష్ట బడ్జెట్ విషయంలో కొత్త ధోరణులను అనుసరిస్తున్నట్లు తేలిందన్నారు. వారికేమి కావాలో స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నట్లు చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం.. నివాస, పెట్టుబడి అవసరాల కోసం ఇళ్ల కొనుగోళ్ల మధ్య నిష్పత్తి 82:18గా ఉంది. అయితే ఇప్పుడు 77:23 నిష్పత్తితో భారీ వ్యత్యాసం గుర్తించినట్లు నివేదిక వెల్లడించింది. మహిళల యాజమాన్యంతో పలు ప్రయోజనాలు: తమ పేర్లపై ఆస్తుల కొనుగోలు, రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా భారతీయ మహిళలు అనేక ప్రయోజనాలు పొందవచ్చని అనరాక్ పేర్కొంది. వివిధ ప్రభుత్వ పథకాలు సైతం మహిళల ఇంటి యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. 2015లో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహాలను పొందాలంటే.. అవి తప్పనిసరిగా మహిళల పేరుతో లేదా వారు సహ యజమానిగా ఉండాల్సిందేనని గుర్తుచేశారు. పలు రాష్ట్రాల్లో తక్కువ స్టాంప్ డ్యూటీ, గృహ రుణాలపై వడ్డీ తగ్గింపు ప్రయోజనం సైతం పొందవచ్చన్నారు. పన్ను మినహాయింపుల్లోనూ పలు అవకాశాలున్నట్లు చెప్పారు.

# నీలం ఊదా.. పెదాలు ఫిదా



మధువులొలికే అతివ అధరాలకు లేత గులాబీ రంగునో, నిండు కెంపు వర్ణాన్నో అద్ది.. అందమంటే ఇదే అంటే సరికాదు. అంతకు మించిన ఆకర్షణనుతీసుకొచ్చే వన్నెలూ అనేకం. నిండైన నీలాలు, ఊరించే ఊదాలు సెలెబ్రిటీలు మెచ్చిన అధరాలంకరణ వర్ణాలు. ఐశ్వర్యారాయ్, శృతిహాసన్, హీనా ఖాన్, సారా అలీఖాన్‌లాంటి అందగత్తెలంతా ఇలాంటి వన్నెలే అద్దుకుని విభిన్నంగా కనిపిస్తున్నారు. ఇటీవలి కేన్స్ ఫిల్మ్ ఫెస్టి వల్‌లో వింతైన నీలి రంగు లిప్‌స్టిక్ ధరించి వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నటి ఊర్వశి రౌతేలా. అలా బ్లూ, పర్పుల్ లిప్‌స్టిక్ ట్రెండ్‌ను బాలీవుడ్ నుంచి హాలీవుడ్ దాకా తీసుకెళ్లారు మనవాళ్లు. ఇంద్రనీలాలను కళ్లలోనే కాదు పెదవుల్లోనూ చమక్కుమనేలా చేస్తున్న ఈ రంగులు.. నేటితరం అమ్మాయిలకు బాగా నప్పుతాయనీ, దుస్తులకు సరిపోయేలా ఎంచుకుంటే సరిపోతుందనీ సలహా ఇస్తున్నారు ఫ్యాషనిస్టులు. అవును, ఇప్పుడు ఫంకీ లుక్ కావాలంటే.. నీలాల రంగును ముద్దాడాల్సిందే!


# అందంగా కనిపించాలా? ఈ తప్పులు అస్సలే చేయవద్దు, అవేంటంటే..

చర్మ సంరక్షణ పద్ధతులు ఒక్కొక్కరివి ఒక్కోలా ఉంటాయి. అందరి లక్ష్యం అందంగా కనిపించడమే. ముఖ చర్మం అందంగా, కాంతివంతంగా, మెరిసేలా కనిపించాలని, పొడిబారకుండా, మచ్చల్లేని ముఖం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అందుకోసం పాటించే పద్ధతుల్లో తేడాలు ఉండొచ్చు. స్కిన్‌కేర్ రొటీన్ కు సంబంధించి అపోహలు చాలానే ఉన్నాయి. వాటిని చాలా మంది నిజమనే నమ్ముతుంటారు. ఆ అపోహలు ఏంటి, అసలు నిజాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సెక్స్ సమయంలో వచ్చే సమస్యలివే, వాటిని ఎలా నివారించాలంటే? యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్: యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్ మార్కెట్‌లో చాలానే ఉన్నాయి. వాటి ఉద్దేశం వయస్సు మీద పడుతున్న కొద్దీ చర్మం మారుతూ వస్తుంది. అలా అవ్వకుండా నిత్య యవ్వనంలా ఉంచుతుందని యాడ్స్, ప్రమోషన్స్ చేస్తూ ఆ ఉత్పత్తులను అమ్ముతుంటారు. అయితే ఈ క్రీముల వల్ల పెద్దగా ఫలితం ఉండదని అంటారు నిపుణులు. చర్మ వయస్సును ఏ ప్రొడక్ట్స్ కూడా తగ్గించలేవని చెబుతున్నారు. అయితే చర్మ సమస్యలు తగ్గించడానికి మార్కెట్ లో ఉన్న పలు ప్రొడక్ట్స్ పని చేస్తాయని చెబుతున్నారు. మొటిమలు, చర్మం పొడిబారడం, నల్ల మచ్చలు, కళ్ల కింద డార్క్ సర్కిల్స్ లాంటి వాటి కోసం మార్కెట్ లో చాలానే ఉత్పత్తులు ఉన్నాయి. అవన్నీ బాగానే పని చేస్తాయి. అయితే వయస్సు పెరిగే కొద్దీ చర్మంపై వచ్చే ముడతలు, ఫైన్ లైన్స్, స్మైల్ లైన్స్ ను పూర్తిగా తొలగించడం ఏ ఉత్పత్తుల వల్ల అవ్వదని స్పష్టం చేస్తున్నారు.

లగ్జరీ బ్రాండ్ లు ఉపయోగించే మార్కెటింగ్ జిమ్మిక్ ఇది. మంచి ఫలితాలు రావాలంటే ఖరీదైన ఉత్పత్తులే వాడాలని చెబుతూ వారి ప్రొడక్ట్స్ అమ్ముకుంటారు. ఇక్కడ దాని ఖరీదు, బ్రాండ్ ముఖ్యం కానే కాదు. ఏదైనా చర్మ సంబంధిత ప్రొడక్ట్ లో చూడాల్సింది.. అందులో వాడిన పదార్థాలు, ఎంత మొత్తంలా వాడారు, అవి మన సమస్యను పరిష్కరిస్తాయా అనేది మాత్రమే చూడాలి. అందమైన, మెరిసిపోయే చర్మం కావాలంటే ఖరీదైన ఉత్పత్తులు కొనాల్సిందే అనేది అపోహ మాత్రమే. అన్ని చిట్కాలు అందరికీ పనిచేయవు: సౌందర్య చిట్కాలు చాలా మందే ఇస్తుంటారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే ఇలాంటి బ్యూటీ టిప్స్ ఇచ్చే ఇన్‌ఫ్లుయెన్సర్లు చాలా మందే ఉంటారు. ఈ చిట్కాలు కొంత వరకు పని చేసినా.. ప్రతి ఒక్కరికీ పని చేస్తాయన్న గ్యారెంటీ ఏమీ లేదు. ఏడాదిలో పొడవైన రోజు జూన్ 21.. ఈ రోజు ఎందుకంత ప్రత్యేకమో తెలుసా? ఒక్కొక్కరి చర్మ తత్వం ఒక్కోలా ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మ రకం భిన్నంగా ఉంటుంది. అందుకే ఒకరి చిట్కాలు మరొకరికి పని చేయకపోవచ్చు. అలాంటప్పుడు సమస్య ఏమిటో తెలుసుకుని ప్రయోగాలు చేసి ఎవరి చర్మానికి సరిపోయే చిట్కాలు వారే తయారు చేసుకోవడం ఉత్తమం.

**మొటిమలను నలిపేయడం:** చాలా మందికి మొటిమలు అంటే చిరాకు. ముఖంపై మొటిమలు వస్తే చాలా ఇబ్బంది పడిపోతుంటారు. కొందరేమో వాటిని నలిపేసి చీము బయటకు తీస్తుంటారు. కానీ ఇలా చేయడం ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మొటిమలు చిదిమేయడం వల్ల ఇన్ఫెక్షన్లకు, మరిన్ని మొటిమలకు దారితీయవచ్చు. ఇలా చేయకుండా వైద్యులు సూచించే క్రీములు, జెల్స్ వాడటం మంచి పద్ధతిల. అలాగే తరచూ మంచి నీటితో ముఖాన్ని కడుగుతూ ఉండటం వల్ల మొటిమలను నియంత్రించవచ్చు. సన్‌స్క్రీన్ పెద్దగా అవసరం లేదు!: చర్మ సంరక్షణ ఉత్పత్తులు కోసం చాలా రకాల క్రీములు, జెల్ లు వాడుతుంటారు. కానీ సన్‌స్క్రీన్ కొనడానికి మాత్రం మనసు రాదు. అయితే ఎండ నుండి, సూర్యకిరణాల నుండి చర్మాన్ని సన్‌స్క్రీన్ రక్షిస్తుంది. సూర్య కిరణాల వల్ల చర్మం అందం కోల్పోతుంది. ఎండ వేడిమికి చర్మం పొడిబారుతుంది. దీని వల్ల ఇతర సమస్యలు కూడా రావొచ్చు. అలాగే ఎక్కువ సేపు ఎండకు బహిర్గతం కావడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంది. అందుకే ఇంట్లో నుండి బయటకు వెళ్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోవద్దు.



# ఈ ప్రాంతంలో క్రికెట్‌పై బ్యాన్.. బ్యాట్ పట్టుకుని కనిపిస్తే మోత మోగినట్టే



గతంలో కొన్ని దేశాలే ఆడే ఆట క్రికెట్. మారిన పరిస్థితుల్లో ఇప్పుడు ప్రపంచమంతా వ్యాపించింది. చిన్నపిల్లల నుంచి నడివయసు వాళ్ల వరకూ సమయం దొరికితే చాలు బ్యాట్, బాల్ అందుకుంటారు. గల్లీల్లో, ఇరుకు వీధుల్లో బుల్లి క్రికెటర్లు ఎందరో మనకు కనిపిస్తుంటారు.%గతంలో కొన్ని దేశాలే ఆడే ఆట క్రికెట్. మారిన పరిస్థితుల్లో ఇప్పుడు ప్రపంచమంతా వ్యాపించింది. చిన్నపిల్లల నుంచి నడివయసు వాళ్ల వరకూ సమయం దొరికితే చాలు బ్యాట్, బాల్ అందుకుంటారు. గల్లీల్లో, ఇరుకు వీధుల్లో బుల్లి క్రికెటర్లు ఎందరో మనకు కనిపిస్తుంటారు. ఈ టీ20ల యుగంలో క్రికెట్ మరింత పాపులర్ అవుతున్న వేళ.. యూరప్ దేశాల్లోని ఓ నగరం మాత్రం కీలక నిర్ణయం తీసుకుంది. తమ ప్రాంతంలో క్రికెట్‌పై నిషేధం విధించింది. ఒకవేళ ఎవరైనా ఈ కట్టుబాటును ఉల్లంఘిస్తే భారీగా జరిమానా విధించేందుకు సిద్ధమైంది.

ఇటలీలోని మొన్‌ఫాల్కొనే అనే నగరం ప్రకృతి అందాలకు నెలవు. అడ్రియాటిక్ సముద్రపు ఒడ్డున గల ఈ సిటీ చాలా చూడముచ్చటగా ఉంటుంది. అంతా కలిపితే 30 వేలకు మించని జనాభా. క్రికెట్ పిచ్ తయారీకి పెద్దమొత్తంలో డబ్బులు కావాలి. పైగా మ్యాచ్‌ల నిర్వహణకు ఓ చిన్నపాటి స్టేడియం అయినా అవసరం. కానీ, పిచ్ తయారీకి ఆ నగరం మున్సిపల్ ఖజానాలో డబ్బులు లేవు. స్టేడియం నిర్మాణానికి అవసరమైన భారీ స్థలంగానీ మొన్‌ఫాల్కొనేలో లేదు. పైగా క్రికెట్ ఆడే సమయంలో బంతి తగిలితే పెద్ద ప్రమాదమే. అందుకనే మేయర్ అన్నా మరియా సిసింట్ క్రికెట్‌ను ప్రోత్సహించకూడదనే ఉద్దేశంతో నిషేధం విధించారు.

# సచిన్, పాంటింగ్ రికార్డులు బ్రేక్ చేసి వెళ్లిన ఇంగ్లండ్ స్టార్

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను టీమిండియా 4-1 తేడాతో కైవసం చేసుకుంది. ధర్మశాలలో భారత్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయినా.. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో 2వ ఇన్నింగ్స్‌లో రూట్ బాధ్యతాయుతంగా ఆడి 84 పరుగులు చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో జో రూట్ భారత్‌పై ప్రత్యేక రికార్డును లిఖించాడు.%ధర్మశాలలో భారత్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయినా.. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో 2వ ఇన్నింగ్స్‌లో రూట్ బాధ్యతాయుతంగా ఆడి 84 పరుగులు చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో జో రూట్ భారత్‌పై ప్రత్యేక రికార్డును లిఖించాడు. అది కూడా ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టడం విశేషం.ధర్మశాలలో భారత్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఓడిపోయినా.. జో రూట్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో 2వ ఇన్నింగ్స్‌లో రూట్ బాధ్యతాయుతంగా ఆడి 84 పరుగులు చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో జో రూట్ భారత్‌పై ప్రత్యేక రికార్డును లిఖించాడు. అది కూడా ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టడం విశేషం.ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ భారత్‌పై టెస్టు క్రికెట్‌లో అత్యధిక 50ం స్కోర్‌లు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. 29 టెస్టు మ్యాచ్‌లు ఆడిన పాంటింగ్ 20 సార్లు 50ం పరుగులు చేశాడు.

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ భారత్‌పై టెస్టు క్రికెట్‌లో అత్యధిక 50ం స్కోర్‌లు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. టీమ్ ఇండియాపై 29 టెస్టు మ్యాచ్‌లు ఆడిన పాంటింగ్ 20 సార్లు 50ం పరుగులు చేశాడు.ఇప్పుడు జో రూట్ 21వ సారి 50ం పరుగులు చేసి భారత్‌పై కొత్త చరిత్ర సృష్టించాడు. టీమిండియాపై 30 మ్యాచ్‌లు ఆడిన రూట్ 10 సెంచరీలు, 11 అర్ధ సెంచరీలు సాధించాడు. దీని ద్వారా 50ం 21 సార్లు స్కోర్ చేసి రికార్డు సృష్టించాడు.ఇప్పుడు జో రూట్ 21వ సారి 50ం పరుగులు చేసి భారత్‌పై కొత్త చరిత్ర సృష్టించాడు. టీమిండియాపై 30 మ్యాచ్‌లు ఆడిన రూట్ 10 సెంచరీలు, 11 అర్ధ సెంచరీలు సాధించాడు. దీని ద్వారా 50ం 21 సార్లు స్కోర్ చేసి రికార్డు సృష్టించాడు.





# ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌కు వెళ్లనున్న భారత్..





వచ్చే వారం దుబాయ్‌లో జరిగే ఐసీసీ సమావేశంలో పాకిస్తాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ భాగస్వామ్యానికి సంబంధించి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కొత్త ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ బీసీసీఐ సెక్రటరీ జే షా నుంచి స్పష్టమైన హామీ కోరే అవకాశం ఉంది. అయితే, టోర్నీకి దాదాపు ఏడాది సమయం ఉన్నందున ఈ దశలో గణనీయమైన పురోగతి సాధించే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ సమావేశంలో నఖ్వీ ఐసీసీ చీఫ్‌లతో పాటు జే షాతో చర్చించే అవకాశం ఉంది. అయితే, టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి-మార్చిలో జరగాల్సి ఉన్నందున, జట్టును పాకిస్తాన్‌కు పంపే అంశంపై బీసీసీఐ నేరుగా చర్చించే అవకాశం ఉంది.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్‌లో నిర్వహించేందుకు ఐసీసీ అంగీకరించిన సంగతి తెలిసిందే. 8 దేశాల మధ్య జరిగే ఈ టోర్నీ చివరిసారిగా 2017లో ఇంగ్లండ్‌లో నిర్వహించారు. ఆ సమయంలో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ క్రికెట్ జట్టు టైటిల్ గెలుచుకుంది. పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చింది. ఆ సమయంలో భారత్, శ్రీలంకతో పాటు పాకిస్థాన్ వన్డే ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. అయితే ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటిస్తుందా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు.వచ్చే వారం దుబాయ్‌లో జరగనున్న ఐసీసీ సమావేశంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ టీమిండియా ఆడడంపై కచ్చితమైన హామీని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఆ అవకాశం లేదు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం వచ్చే వారం దుబాయ్‌లో జరగనుంది. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) సెక్రటరీ షాతో పాటు గ్లోబల్ బాడీ ఉన్నతాధికారులతో మాట్లాడాలని నఖ్వీ యోచిస్తున్నారు. అయితే 2025 ఫిబ్రవరి-మార్చిలో జరిగే టోర్నమెంట్ కోసం భారత బోర్డు తక్షణమే పాకిస్తాన్ పర్యటనకు కట్టుబడి ఉండదు. ఎందుకంటే దీనికి ఒక సంవత్సరం సమయం ఉంది.ఛాంపియన్స్ ట్రోఫీ అనేది %×జజ% టోర్నమెంట్. ఇతర క్రికెట్ ఆడే దేశాలన్నీ పాకిస్తాన్‌కు వెళ్తున్నాయి. అయితే, ఈ విషయాన్ని పూర్తిగా తలుపులు మూసివేయలేదు. అయితే టోర్నీ ప్రారంభానికి కనీసం కొన్ని వారాల ముందు భారత ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. గత సంవత్సరం ఉపయోగించిన హైబ్రిడ్ మోడల్‌ను మాత్రం పీసీబీ వ్యతిరేకిస్తోంది. పీసీబీకి ఉన్న అతి పెద్ద ఆందోళన ఏమిటంటే, భారతదేశం తన జట్టును పాకిస్తాన్‌కు పంపుతుందా, గత సంవత్సరం ఆసియా కప్ సమస్యలు పునరావృతం అవుతాయా అని మదనపడుతోంది.

బీసీసీఐ ప్రకారం, పాకిస్తాన్‌లో ఆడటంపై భారత ప్రభుత్వం మాత్రమే నిర్ణయం తీసుకోగలదని, బీసీసీఐ ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని తెలుస్తోంది. అలాగే, ప్రభుత్వం నుంచి అనుమతి పొందడం చాలా తొందరగా ఉంటుంది.

16 ఏళ్లుగా పాకిస్థాన్‌లో పర్యటించని భారత్..

భారత జట్టు చివరిసారిగా 2008 ఆసియాకప్ సందర్భంగా పాకిస్థాన్‌ను సందర్శించింది.



# పూజా హెగ్డే.. తగ్గక తప్పట్లేదు..

పస్తుతం ఆమె కెరియర్ చెప్పుకోదగ్గ స్పీడ్ లో లేదు. తమిళంలో సూర్యకి జోడీగా కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో నటిస్తోంది. పూజా హెగ్డే.. సౌత్ ఇండియాలో మొన్నటి వరకు ఒక రేంజ్ లో బిగ్ ప్రాజెక్టులను సొంతం చేసుకుంటూ వెళ్ళింది. కానీ అమ్మడి బ్యాడ్ లక్ ఏమిటో గాని చేసిన పెద్ద సినిమాలన్నీ దెబ్బ కొట్టాయి. కెరీర్ మొదటి నుంచి కూడా పూజ పాపతో లక్కు దోబూచులాడుతోంది. 2012లో మూగమూడి అనే తమిళ్ సినిమాతో పూజా హెగ్డే హీరోయిన్ గా కెరియర్ ప్రారంభించింది. ఆ సినిమా వచ్చిన రెండేళ్ల తర్వాత తెలుగులోకి ఒక లైలా కోసం సినిమాతో అడుగుపెట్టింది. ఈ చిత్రంలో నాగ చైతన్యకి జోడీగా పూజా హెగ్డే నటించింది. నెక్స్ట్ ముకుంద సినిమాలో వరుణ్ తేజ్ తో జతకట్టింది. పూజా హెగ్డే మొదటి మూడు సినిమాలు సౌత్ లో పెద్దగా సక్సెస్ కాలేదు. హిందీలోకి మోహింజదారో సినిమాతో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఆ సినిమాలో హృతిక్ రోషన్ కి జోడీగా పూజా హెగ్డే నటించింది. ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. %సూశ్రీంశీ =ఝుం% - తమన్నా.. ఇప్పటికే 2సార్లు బ్రేకప్ అయిందట.. మరల దువ్వాడ జగన్నాథమ్ సినిమాతో టాలీవుడ్ లోకి వచ్చిన పూజా మొదటి కమర్షియల్ హిట్ అందుకుంది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం లేకుండా జెట్ స్పీడ్ తో పూజా హెగ్డే కెరియర్ కొనసాగింది. 2022లో పూజా హెగ్డే నటించిన నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకొచ్చాయి. వీటిలో ప్రభాస్ రాధేశ్యామ్ కూడా ఉండటం విశేషం. అయితే ఈ నాలుగు సినిమాలలో మూడు డిజాస్టర్ అయ్యాయి. బీస్ట్ మూవీ మాత్రం యావరేజ్ టాక్ తెచ్చుకుంది. 2023లో బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ కి జోడీగా నటించిన కిసీకా భాయ్ కిసీకి జాన్ మూవీ రిలీజ్ అయ్యి డిజాస్టర్ అయ్యింది. అదే సమయంలో గుంటూరు కారంతో పాటు ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలలో ఛాన్స్ లని పోగొట్టుకుంది. %సూశ్రీంశీ =ఝుం% - కళను రాజకీయ కోణంలో చూస్తాను: పా.రంజిత్ ప్రస్తుతం ఆమె కెరియర్ చెప్పుకోదగ్గ స్పీడ్ లో లేదు. తమిళంలో సూర్యకి జోడీగా కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో నటిస్తోంది. చేతిలో సినిమాలు లేకపోవడం, ఆశించిన స్థాయిలో సక్సెస్ లు రాకపోవడంతో పూజా హెగ్డే రెమ్యునరేషన్ తగ్గించేసిందంట. గత ఏడాది వరకు కోటి రూపాయిలకి పైగానే రెమ్యునరేషన్ తీసుకున్న పూజా హెగ్డే ఇప్పుడు కోటి కంటే చాలా తక్కువగానే తీసుకుంటుందంట. హిందీలో షాహిద్ కపూర్ కి జోడీగా దేవ్ అనే సినిమాని పూజా హెగ్డే కంప్లీట్ చేసింది. ఇమాజినరీ ఫిక్షనల్ వరల్డ్.. యూనివర్సల్ సబ్జెక్ట్..! ప్రస్తుతం ఆమె హోప్స్ అన్ని కూడా దేవ్ చిత్రం మీదనే ఉన్నాయి. తెలుగులో ఒక స్టార్ హీరో సినిమా కోసం పూజా హెగ్డేని ప్రముఖ నిర్మాణ సంస్థ సంప్రదించినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో ఈ సినిమాలో ఈ క్లారిటీ వస్తుందంట. సరైన కమర్షియల్ బ్రేక పడితే మరల కెరియర్ స్పీడ్ అప్ అవుతుందని పూజా హెగ్డే భావిస్తోందంట. మరి అలాంటి బ్లాక్ బస్టర్ రావాలంటే కొంతకాలం పూజా హెగ్డే రెమ్యునరేషన్ తగ్గించి మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేయక తప్పదు.

# బన్నీ స్నేహా.. సో క్యూట్



టాలీవుడ్ మోస్ట్ క్యూట్ కపుల్స్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పెయిర్ ఒకటన్న విషయం తెలిసిందే. ప్రేమించి పెళ్లి చేసుకున్న బన్నీ, స్నేహ.. ప్రస్తుతం హ్యాపీ లైఫ్ ను ఎంజాయ్ చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా.. ఫ్యామిలీతో క్వాలిటీ టైమ్ ను స్పెండ్ చేస్తుంటారు బన్నీ. రీసెంట్ గా ఫారిన్ ట్రిప్ కు కూడా వెళ్లారు. ఆ సమయంలో వారు దిగిన పిక్స్.. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ట్రెక్కింగ్ పిక్స్ అయితే బాగా ఆకట్టుకున్నాయి. %ఇప్పుడు అల్లు అర్జున్ ఫ్యామిలీ వినాయక చవితి సెలబ్రేషన్స్ కు సంబంధించిన పిక్స్.. తెగ చక్కర్లు కొడుతున్నాయి. కుటుంబమంతా ఎంతో సంతోషంగా పండుగ జరుపుకున్నట్లు కనిపిస్తున్నారు. అల్లు అర్జున్ వైట్ కుర్తాలో ట్రెడిషనల్ గా కనిపిస్తుండగా.. స్నేహ బ్లాక్ శారీలో ఎంతో అందంగా ఉంది. వారి పిల్లలు అయాన్, అర్హ ఎప్పటి లాగే క్యూట్ గా ఆకట్టుకున్నారు. బన్నీ ఫ్యామిలీతో పాటు అల్లు అరవింద్, నిర్మల కూడా పిక్స్ లో ఉన్నారు.అయితే వినాయక చవితి సందర్భంగా సోషల్ మీడియాలో తొలుత విషెస్ చెప్పిన బన్నీ.. ఆ తర్వాత తన తల్లితో కూతురు అర్హ పూజ చేస్తున్న వీడియోను షేర్ చేశారు. ఆ తర్వాత స్నేహ.. క్రేజీ పిక్చర్స్ ను పోస్ట్ చేశారు. అర్హతో బన్నీ కూడా దేవుడిని పూజిస్తున్న పిక్ ను పంచుకున్నారు. అయాన్, అర్హ కొబ్బరికాయలు కొడుతున్న క్యూట్ ఫోటోస్ ను పోస్ట్ చేశారు. తీర్థం తీసుకుంటున్న ఓ పిక్ లో గ్లోరియస్ గా కనిపిస్తూ ఆమె కూడా ఆకట్టుకుంటున్నారు.ఇక.. రీసెంట్ గా మ్యారేజ్ యానివర్సరీ జరుపుకున్న అల్లు అర్జున్, స్నేహ.. 2011 మార్చి 6వ తేదీన వివాహం బంధంలోకి అడుగుపెట్టారు. ఓ ప్రైవేట్ పార్టీలో కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైన వీరిద్దరూ.. ఆ తర్వాత స్నేహితులుగా మారారు. ప్రేమలో కూడా పడ్డారు. ఇదే విషయాన్ని పెద్దవాళ్లకు చెప్పారు. అయితే బన్నీది సినీ నేపథ్యం ఉన్న కుటుంబం కాగా.. స్నేహది పూర్తిగా సినిమాలతో ఎలాంటి సంబంధం లేని ఫ్యామిలీ.దీంతో వారి పెళ్లికి మొదట్లో కాస్త ఇబ్బందులు వచ్చినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత పెద్దలు అంగీకరించడంతో అందరి సమక్షంలో హైదరాబాద్ లో గ్రాండ్ గా పెళ్లి చేసుకున్నారు. బన్నీ, స్నేహ ప్రేమ కమ్ పెళ్లి బంధానికి గుర్తుగా 2014లో అయాన్ జన్మించాడు. 2016లో అర్హ పుట్టింది. అలా ప్రేమ బంధాన్ని వివాహ బంధంగా మార్చుకుని ఫుల్ హ్యాపీగా లైఫ్ ను లీడ్ చేస్తున్నారు

# యష్ నెక్ట్స్.. స్టోరీలైన్ లో పవర్ఫుల్ ఏమోషన్



యష్ నెక్ట్స్.. స్టోరీలైన్ లో పవర్ఫుల్ ఏమోషన్ అయితే టాక్సిక్ సినిమా గురించి ఇంటరెస్టింగ్ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వినిపిస్తోంది. కేజీఎఫ్ సిరీస్ సక్సెస్ కి మదర్ సెంటిమెంట్ కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. కన్నడ రాకింగ్ స్టార్ యష్ కేజీఎఫ్ సిరీస్ తో పాన్ ఇండియా యాక్టర్ గా మారిపోయాడు. ప్రభాస్ తర్వాత దేశంలోనే అత్యధిక క్రేజ్ ఉన్న నటుడిగా యష్ ఉన్నాడు. కేజీఎఫ్ సిరీస్ తర్వాత అతని కొత్త ప్రాజెక్ట్ కోసం ఫ్యాన్స్ రెండేళ్లు వెయిట్ చేశారు. ఫైనల్ గా ఈ ఏడాది గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో టాక్సిక్ అనే సినిమాని యష్ స్టార్ట్ చేశాడు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్ లోనే ఈ మూవీ సిద్ధం అవుతోంది. – కళను రాజకీయ కోణంలో చూస్తాను: పా.రంజిత్ ఇదిలా ఉంటే కేజీఎఫ్ తరహాలోనే మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో టాక్సిక్ మూవీ కూడా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కథని డ్రగ్స్ స్మగ్లింగ్ నేపథ్యంలో గీతూ మోహన్ దాస్ సిద్ధం చేసారంట. ఈ చిత్రంలో యష్ క్యారెక్టర్ ఎలా ఉండబోతోందనే విషయం బయటకి రాలేదు. అయితే టాక్సిక్ సినిమా గురించి ఇంటరెస్టింగ్ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వినిపిస్తోంది. కేజీఎఫ్ సిరీస్ సక్సెస్ కి మదర్ సెంటిమెంట్ కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. ఇమాజినరీ ఫిక్షనల్ వరల్డ్.. యూనివర్సల్ సబ్జెక్ట్..! రాకీభాయ్ క్యారెక్టర్ కి తల్లి పాత్రతో ఇచ్చిన ఎలివేషన్ అద్భుతంగా సెట్ అయ్యింది. ప్రేక్షకులకి ఇది బాగా కనెక్ట్ అయ్యింది. ఇప్పుడు అదే సెంటిమెంట్ ని టాక్సిక్ సినిమాకి కూడా యష్ కొనసాగిస్తున్నాడంట. ఇందులో కూడా విమెన్ ఫ్యాక్టర్ కి మంచి ప్రాధాన్యత ఇస్తున్నారంట. స్టోరీ లైన్ ఒక ఎమోషనల్ బాండింగ్ తో ఉంటుందని తెలుస్తోంది. టాక్సిక్ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. నయనతార హ్యూమా ఖురేషి కీలక పాత్రలలో కనిపించబోతున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com